తెలంగాణ జాతీయ దినపత్రిక

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 23
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 11, జూన్ 2023


## మద్యం వ్యతిరేక పోరాట యోధులకు మద్దతు



**చెన్నై జూన్ 10 (ప్రజా మంటలు):** మద్యం వ్యతిరేక పోరాట యోధుల సంస్థ తరపున చెన్నైలోని రిపోర్ట్స్ గిల్డ్ ఎరీనాలో మరణించిన మద్యపాన వ్యతిరేక పోరాట యోధులకు గాంధీయిస్ట్ ఆయ శశి పెరుమాళ్ మద్దతు పలికారు. వర్తక సంఘం అధ్యక్షురాలు కామ్రేడ్ గీతా అమ్మ, అసంఘటిత కార్మికుల తరపున కామ్రేడ్ టి.వెల్లయన్, తంజై ఇలంచింగం, రచయిత ఉదయై ము. వీరయన్, ఆప్ తరపున సిస్టర్ స్టెల్లా, కామ్రేడ్ లయోలా మణి, తమిళనాడు జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కామ్రేడ్ టి.ఎస్.ఆర్. సుభాష్, అసోసియేషన్ అడ్మినిస్ట్రేటర్లు ఆర్‌బిఐ విల్సన్, కెపిఎవెరా, విఎఓ చంద్రన్‌తో పాటు పలువురు హాజరై కొవ్వొత్తులు వెలిగించి, గౌరవ వందనం సమర్పించారు. కామ్రేడ్ సుందర్ అందరికీ స్వాగతం పలికారు.


Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


# లక్ష్యశుద్ధితో పనిచేశాం..

- హైదరాబాద్ మంచినీటి కష్టాలు తీరాయి
- తెలంగాణలో కరెంట్ నిరంతర సరఫరా
- సమస్యలన్నీ ఒక్కోటి తీరుస్తూ వస్తున్న కెసిఆర్
- కష్టపడితే అసాధ్యం ఏదీ లేదని నిరూపించిన నేత
- అల్లావుద్దీన్ అద్భుత దీపం లేకున్నా లక్ష్యశుద్ధితో పనిచేశాం
- కూకట్‌పల్లిలో ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీష్



**హైదరాబాద్,జూన్10(ప్రజా మంటలు) :** హైదరాబాద్ నీటి కష్టాలను తీర్చిన మహానుభావుడు సీఎం కేసీఆర్ అని మంత్రి హరీశ్ రావు అన్నారు. గతంలో తాగునీటి కోసం దివంగత ఎమ్మెల్యే పీ. జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు ధర్నాలు చేసేవారని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు తెలంగాణలో లేవన్నారు. మహారాష్ట్రలో తొమ్మిది రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే ప్రాంతాలు కూడా ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోనే కాదు.. పల్లెల్లో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇస్తున్నారని తెలిపారు. దీంతో ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు కనిపించకుండా పోయాయన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ..మనవద్ద అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదని, కష్టపడి పనిచేస్తే ఇదంతా సాధ్యమని నిరూపించామని

మిగతా... 2లో



# పాలనలో... జవాబుదారీతనం

- ప్రతి అడుగులో ప్రజల భాగస్వామ్యం
- ప్రతివర్గానికి స్వపరిపాలనా ఫలాలు
- కెసిఆర్ పాలనపై ట్విట్టర్ వేదికగా కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,జూన్10(ప్రజా మంటలు) :** స్వపరిపాలనా ఫలాలనే కాదు.. సుపరిపాలనా సౌరభాలను సమాజంలోని ప్రతి వర్గానికి తెలంగాణ ప్రభుత్వం సగర్వంగా అందిస్తున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. తొమ్మిదేండ్ల తెలంగాణ ప్రస్థానంలో ఎన్నో చారిత్రక నిర్ణయాలు, మరెన్నో విప్లవాత్మక సంస్కరణలు అని చెప్పారు. ప్రజలే కేంద్రంగా సాగిన తెలంగాణ సంస్కరణల పథం యావత్ భారతావనికే ఓ పరిపాలనా పాఠమని తెలిపారు. ప్రతి నిర్ణయం పారదర్శకమని,

మిగతా... 2లో

# నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన సర్వీస్ కమిషన్
- 33 జిల్లా కేంద్రాల్లోని 994 సెంటర్లలో ఆదివారం ఎగ్జామ్
- షూస్ వేసుకుంటే సెంటర్లోకి అనుమతి నిరాకరణ



**హైదరాబాద్, జూన్10 (ప్రజా మంటలు) :** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు టీఎస్‌పీఎస్సీ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేఇసంది. 33 జిల్లా కేంద్రాల్లోని 994 సెంటర్లలో 11న ఆదివారం ఈ పరీక్ష జరగనున్నది. గతంలో ఈ ప్రశ్నాపత్రాలు లీక్ అవడంతో ఈసారి పటిష్ట ప్రణాళికతో పరీక్ష నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ భావిస్తున్నది. దీని కోసం ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్లతో సమావేశాలు జరిపింది. ఈసారి ఈ పరీక్షలకు అథారిటీ ఆఫీసర్లుగా కలెక్టర్లను, చీఫ్ కో-ఆర్డినేటర్లుగా సబ్ కలెక్టర్లను నియమించింది. పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లుగా వ్యవహరించే 1,995 మందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించింది. వారితో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బీ జనార్దన్‌రెడ్డి, సెక్రటరీ అనితా రామచంద్రన్, పరీక్షల విభాగం ప్రత్యేకాధికారి బీఎల్ సంతోష్ జూమ్ మీటింగ్ నిర్వహించి ఏర్పట్లను పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా చర్చించారు. మొత్తం 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిరుడు ఏప్రిల్ 26న నోటిఫికేషన్ జారీచేసిన టీఎస్‌పీఎస్సీ.. అక్టోబర్ 16న పరీక్ష నిర్వహించింది. ఆ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మొత్తం 3,80,032 మందిని ఆదివారం

మిగతా... 2లో

# కుంభమేళా పూజలతో మనువాద రాజ్యాంగం ఏర్పాటుకై కుట్రలు

**145 కోట్ల దేశ ప్రజల నినాదమే "'భారత్ బచావో"**

- దేశంలోని వ్యవస్థలన్నీ కార్పోరేట్‌ల స్వాధీనం
- రాబోయే రోజుల్లో.. ఎలక్షన్లు కాదు .. సెలక్షన్లే.......
- జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తిని భారత్ బచావో లో చూడాలి
- భారత రాజ్యాంగాన్ని, దేశాన్ని మనువాదం నుండి రక్షించండి
- భారత్ బచావో జాతీయ కౌన్సిల్ సభ్యులు గాదే ఇన్నయ్య పిలుపు

(చక్క గంగారెడ్డి)

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** ప్రపంచ దేశాల రాజ్యాంగాలన్నిటిలో కెల్లా అత్యంత ఉత్కృష్టమైనదిగా పిలవబడుతున్న భారత రాజ్యాంగం, నేడు పెను ప్రమాదంలో ఉందని భారత్ బచావో జాతీయ కౌన్సిల్ సభ్యులు గాదే ఇన్నయ్య పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని రాయల్ పంక్షన్ హాల్లో ప్రజాసంఘాల జేఏసీ కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, భారత బచావో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పేట భాస్కర్ అధ్యక్షతన జరిగిన జిల్లా అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా గాదే ఇన్నయ్య పాల్గొని మాట్లాడారు.

మనువాద, మతోన్మాద ఫాసిజం రోజు రోజుకు పెట్రేగిపోతుందని. ప్రపంచ మేధావుల్లోకెల్లా గొప్పవాడుగా కీర్తి గడించిన బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించబడిన రాజ్యాంగం మన దేశానికే వన్నె తెచ్చిందని, అలాంటి రాజ్యాంగాన్ని, దేశాన్ని మనువాదం నుండి రక్షించుకోవాలని ఇన్నయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం జాతి, కులం, మతం, లింగ వివక్షత లేనటువంటి సమానత్వం కల్పించిన రాజ్యాంగంగా ప్రపంచ చరిత్ర గాంచిందని మనువాద పాలకులు భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి గత కొంతకాలంగా మనువాద ధర్మాన్ని అంతర్లీనంగా అమలు చేస్తు పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. 2024 సంవత్సరంలో మనువాద పార్టీ బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ప్రకటించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని బొందపెడితే తప్ప దేశ పౌరులకు రక్షణ లేదన్నారు.




**రాబోయే రోజుల్లో.. ఎలక్షన్లు కాదు .. సెలక్షన్లే.......**

మన భారత దేశ వ్యాప్తంగా రాబోయే రోజుల్లో ఇక ఎలక్షన్లు ఉండవు అన్నీ సెలక్షన్లే నని, మన మాతృదేశానికే అత్యంత ప్రమాదం పొంచి ఉందని "గాదె ఇన్నయ్య"' అన్నారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు, వ్యవస్థలు అన్నీ కూడా కార్పొరేట్ ల స్వాధీనం అవుతున్నాయని ఆరోపించారు. 2019 నుండే కార్పొరేట్ ల చేతుల్లోకి దేశ పరిపాలన వెళ్ళిపోయిందని వివరించారు. కుంభమేళా పేరుతో సాధువులు నిర్వహించిన పూజల నుండి మనువాద రాజ్యాంగం

మిగతా... 2లో

## ఈశాన్యం వరకు విస్తరించిన నైరుతి

- రానున్న 48 గంటల్లో మిగతా ప్రాంతాలకు విస్తరణ
- తీవ్ర తుఫాన్‌గా బలపడనున్న బిపర్జాయ్

**విశాఖపట్నం,జూన్10(ప్రజా మంటలు) :** నైరుతి రుతుపవనాలు శనివారం ఈశాన్య భారతం వరకు విస్తరించాయి. కేరళలో మిగిలిన ప్రాంతాలు, కర్ణాటకలో కొంత ప్రాంతం, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు, ఈశాన్య భారతంలో అనేక ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 48 గంటల్లో కర్ణాటకలో మరికొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, తమిళనాడు, బంగాళాఖాతంలో మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య భారతంలో మిగిలిన భాగాలు, పశ్చిమ బెంగాల్, సబ్ హిమాలయాల్లో కొన్ని ప్రాంతాలకు

మిగతా... 2లో

# స్వరాష్ట్రంలో తొలగిన తాగునీటి కష్టాలు




- వార్డు స్థాయి అధికారుల ఇంటరాక్టివ్ సెషన్‌లో మంత్రి కేటీఆర్
- దార్శనికులైన పాలకులు ఉంటే.. అభివృద్ధి ఫలాలు: జలమండలి ఎండి దాన కిషోర్

**హైదరాబాద్ సిటీ బ్యూరో,జూన్ 10(ప్రజా మంటలు) :** ఈ ఏడాది ఆగస్టు చివరినాటికి హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమయ్యే ప్రతి మురుగునీటి చుక్కను శుద్ధి చేయబోతున్నామని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు తెలిపారు.ఫలితంగా దేశంలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే తొలి నగరంగా హైదరబాద్ అవతరిస్తుందని పునరుద్ఘాటించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న వార్డు కార్యాలయాల సిబ్బందితో హైటెక్స్ లో ఇంటరాక్షన్ సెషన్ శనివారం

మిగతా... 2లో



## అభివృద్ధికి నమూనాగా.. తెలంగాణ

- అన్ని రంగాల్లోనూ గణనీయమైన పురోగతి
- దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంతగా అభివృద్ధి కానరాదు
- దశాబ్ది ఉత్సవాల్లో చేసిందే చెప్పడంతో ప్రజల్లో కదలిక
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి

**నిజామామాబాద్,జూన్10(ప్రజా మంటలు) :** పదేళ్ల తెలంగాణ ఆవిర్భావంతో రాష్ట్ర ముఖచిత్రం మారిందని రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి అన్నది కళ్లకు కనపడుతోందని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంతగా అభివృద్ధి కనిపించదని అన్నారు. డబుల్ ఇంజన్ అంటూ పెడబొబ్బలు పెడుతున్న గుజరాత్‌లో కూడా కనీసం 24 గంటల కరెంట్ కనిపించదన్నారు. పదేళ్ల సంబరాల్లో ప్రగతిని ప్రజలకు వివరిస్తున్నామని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసమే అమలు చేసేవి సంక్షేమ పథకాలని, సంక్షేమ సంబరాల్లో జరుగుతున్న సమావేశం ఒక నమూనా అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అందించే లక్ష రూపాయల నగదు సహాయాన్ని ఓ సామాజిక మార్పుకు నాందిగా ప్రకటించారు. నిజానికి ఇది మనందరి సంబరాల పండుగ అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

మిగతా... 2లో



## ముగిసిన చేపమందు పంపిణీ

- 2 లక్షల మందికి పంపిణీ చేసినట్లు వెల్లడి

**హైదరాబాద్,జూన్10(ప్రజా మంటలు) :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు పంపిణీ ముగిసింది. శుక్రవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 2 లక్షల మందికి బత్తిన సోదరులు చేప మందు పంపిణీ చేశారు. శనివారంఉదయానికి చేప మందు పంపిణీ ముగియగా..

మిగతా... 2లో




## తెలంగాణలో గణనీయమైన పురోగతి

- 9 ఏళ్లలో అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి
- దేశంలో మరే రాష్ట్రం కూడా సాధించని విధంగా అభివృద్ధి
- సుపరిపాలన దినోత్సవంలో సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,జూన్10(ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్రం ఈ 9 ఏండ్ల కాలంలో అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని

మిగతా... 2లో

## ప్రజానాడి



# కుంభమేళా పూజలతో మనువాద రాజ్యాంగం ఏర్పాటుకై కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)
ఏర్పాటుకై రాజ్యాంగంపై కుట్రపూరిత చర్యలు ప్రారంభం అయ్యాయన్నారు. మనువాద ప్రచారక్ సంస్థల సిపారసు లేఖలు ఉంటే తప్పా ఢిల్లీలోని యూనివర్సిటీ లలో అడ్మిషన్లు పొందే పరిస్థితి లేదంటే దేశ భవిష్యత్తు ఏంటో అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మనువాదులు కమ్యూనిస్టులను, అంబేద్కరిస్టు లను, క్రిస్టియన్లను, ముస్లింలను శత్రువులు గా చూస్తూ, నాగపూర్ లో 411 సర్క్యూలర్ జారీచేశారని అన్నారు.

**రాష్ట్రపతిని పార్లమెంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడం అవమానకరమే..?**

రాబోతున్న ""ఆదిపురుషుడు"" సినిమా చూడడానికి దళితులకు ప్రవేశం లేదు అని ప్రచారం జరుగుతోందంటే దేశ భవిష్యత్తు ఎంత ప్రమాధకరంలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. మనమంతా ఇంకా నిద్రలోనే ఉన్నామని వెంటనే మేల్కోవాలని ఇన్నయ్య పిలుపు నిచ్చారు. గిరిజన వితంతు మహిళ అయినందుకే యావత్ భారత దేశానికే ప్రథమ పౌరురాలైన దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పార్లమెంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడం బాధాకరం, విచారకరం అన్నారు. దేశ రాష్ట్రపతికే ఇలాంటి అవమానాలు, అన్యాయాలు జరుగుతుంటే ఇక దేశంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటో అర్థం



చేసుకోవాలన్నారు. రాబోయే రోజులన్నీ అత్యంత భయానక రోజులేనని, దేశం, దేశ భవిష్యత్తు మొత్తం అత్యంత ప్రమాదంలో ఇరుక్కొని ఉందన్నారు.

**జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తిని భారత్ బచావోలో చూడాలి**

మనమంతా విడిపోయి ఓడిపోయాం, నేడు కలిస్తేనే గెలుస్తాం అందుకే అందరూ "" భారత్ బచావో నినాదాన్ని దేశవ్యాప్తంగా, ఇంటింటికీ తీసుకెళ్లి ఉద్యమించి పోరాడాలని పిలుపు నిచ్చారు. ఆనాటి ""జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తితో భారత్ బచావో"" నినాదాన్ని కూడా నిలబెట్టి ఉద్యమాల గడ్డ జగిత్యాల బిడ్డలంతా ఉద్యమంలో కలిసిరావాలని సూచించారు. జగిత్యాల జైత్రయాత్ర నాటి జ్ఞాపకాలను, ఆనాటి ఉద్యమాల నేపద్యాలను, జ్ఞాపకాలను గాదె ఇన్నయ్య సభికులకు వివరించారు.

**పౌరసమాజంపై దాడులను ఎదుర్కొనాలి - శుభ మినయ్**

ప్రముఖ జర్నలిస్టు శుభ మినయ్ మాట్లాడుతూ దేశంలో పథకం ప్రకారం హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్, బౌద్ధ ఇతర మతాల ప్రజలపై, దళితులు గిరిజనులు అంబేద్కర్ వాదులు మహిళలు కమ్యూనిస్టులు జర్నలిస్టులు సంఘసంస్కర్తలపై మరియు దేశభక్త పౌర సమాజంపై దాడులు దౌర్జన్యాలు చేస్తూ, మారణ హోమం సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.
ఈ సదస్సులో భారత్ బచావో జాతీయ కౌన్సిల్ సభ్యులు జై సింగ్ రాథోడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మనోహర్, మార్వాడి సుదర్శన్ జగిత్యాల జిల్లా కో అర్డినేటర్ పిట్టల నారాయణ, వివిధ సంఘాల జిల్లా నాయకులు చుక్క గంగారెడ్డి, చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, కాయితి శంకర్, మహ్మద్ షేక్, బెక్కెం జనార్దన్, పులి నర్సయ్య, చిట్యాల అన్వేష్, నరవేణి నరేష్, ఎం ఎ బారీ,అప్సర్, లాజరస్, నక్క విజయ్ కుమార్, ఎం డి షేక్ హుస్సేన్, మూలనివాస్ మాల, ప్రశాంతి, బ్యూలా, ఎస్ రాజయ్య, దయ్య రఘువీర్, ఇలీయాస్ ఖాన్, రాస భూమయ్య, ముఖ్రమ్, పెద్దపెల్లి జిల్లా నాయకులు ఎరుకల రాజన్న, బోడకుంట శంకర్, మంచినీళ్ల లింగన్న, ప్రవీణ్, సుధాకర్, ఆదిలాబాద్ జిల్లా నాయకులు, దుర్గం రాజేశ్వర్, గద్దల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యశుద్ధితో పనిచేశాం..

**మొదటిపేజీ తరువాయి..**
చెప్పారు. తెలంగాణ రాకముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 30 శాతం ఉంటే, ప్రస్తుతం అవి 70 శాతానికి చేరాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 20 ఏండ్లకు ఒక్క మెడికల్ కాలేజీ పెట్టారని, కానీ పోరాడి సాధించుకున్న తెలంగాణలో తొమ్మిదేండ్లలోనే 21 వైద్య కళాశాలలు ప్రారంభించుకున్నామని చెప్పారు. గతంలో వైద్యవిద్య కోసం ఉక్రెయిన్, చైనా వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, దీంతో డాక్టర్ల



కొరత అధికంగా ఉండేదన్నారు. నాడు ఎంబీబీఎస్ సీట్లు 2,950 ఉంటే నేడు 8,340 సీట్లు ఉన్నాయన్నాయని, ఇకపై మన బిడ్డలు ఇక్కడే డాక్టర్లు కావొచ్చని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలు తామే ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఒక్కో మెడికల్ కాలేజీకి తెలంగాణ ప్రభుత్వం రూ.500 కోట్లు ఖర్చు చేస్తున్నదని వెల్లడించారు. కమలం పార్టీది జూటా ప్రచారమని, ఇంత దారుణం మరెక్కడా ఉండదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మందికి పుట్టిన బిడ్డ మాదే అని ముద్దాడినట్టు బీజేపీ పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం 157 మెడికల్ కాలేజీలు ఇస్తే అందులో తెలంగాణకు ఒక్కటి కూడా లేదన్నారు. వచ్చే నెల 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా న్యూట్రిషన్ కిట్‌ను అందించబోతున్నామని మంత్రి అన్నారు. ఎవరూ అడగక ముందే సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. తల్లి బలంగా ఉంటే పుట్టబోయే బిడ్డ కూడా బాగుంటుందని వెల్లడించారు. ఇది తల్లి, బిడ్డలకు సీఎం కేసీఆర్ అందిస్తున్న కానుక అని తెలిపారు. పుట్టుక నుంచి చావుదాకా ప్రజలకు ఏం కావాలో ఆలోచించింది సీఎం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. బీజేపీ మంత్రులు ఢిల్లీలో అవార్డులు ఇస్తారని, గల్లీలో తిడుతున్నారని విమర్శించారు. దీనిపై ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని, పని చేసేవారిని ఆశీర్వదించాలని కోరారు. ఇదిలావుంటే సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ బీరప్ప స్వామి, విశ్వకర్మ దేవాలయాల నిర్మాణాలకు మంత్రి హరీష్ రావు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూడేండ్ల కృషితో బీరప్ప దేవాలయ నిర్మాణ కల నెరవేరబోతుంది అని హరీశ్‌రావు తెలిపారు. పార్టీలకు అతీతంగా దేశం మెచ్చిన నేతగా కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. గొల్ల, కుర్మలకు ఐదు వందల కోట్ల విలువైన భూమిని అందించి ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తున్నాం అని తెలిపారు. విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చేతి వృత్తులు చేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు రూ. లక్ష అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. తెల్లాపూర్‌లో విశ్వ బ్రాహ్మణ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రూ. 50 లక్షలు ప్రకటించటం అభినందనీయం అని హరీశ్ రావు అన్నారు. తెల్లాపూర్ మునిసిపాలిటీకి అన్ని సౌకర్యాలు, హంగులు సమకూర్చడంతో పాటు త్వరలోనే మునిసిపాలిటీ భవనం, వ్యవసాయ మార్కెట్, పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

## నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**మొదటిపేజీ తరువాయి..**
మళ్లీ పరీక్ష రాసేందుకు అనుమతించనున్నారు. కాగా, శుక్రవారం అర్ధ రాత్రి వరకు 2,85,000 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొన్నారు. ఈసారి ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నారు. జంబ్లింగ్ విధానంలో ప్రశ్నలు రూపొందించారు. పరీక్షకు 15 రోజుల ముందే నమూనా పత్రాన్ని వెబ్‌సైట్‌లో ఉంచారు. అభ్యర్థులు బూట్లు వేసుకుని పరీక్షకు రాకూడదని, చెప్పులు మాత్రమే ధరించాలని కమిషన్ స్పష్టం చేసింది. హాల్‌టికెట్‌లో ఫొటో సరిగా లేకపోతే అభ్యర్థులు చివరి నిమిషంలో ఇబ్బం ది పడే ప్రమాదం ఉన్నదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 3 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలను గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి తీసుకురావాలని తెలిపింది.

## ముగిసిన చేపమందు పంపిణీ

**మొదటిపేజీ తరువాయి..**
కేవలం క్యూ లైన్‌లో ఉన్నవారికి మాత్రమే నిర్వాహకులు చేప మందును పంపిణీ చేపట్టారు. ప్రతీసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు చేప మందు కోసం వస్తుంటారు. అయితే ఈసారి ఆశించిన స్థాయిలో ఆస్తమా బాధితులు రాలేదని తెలుస్తోంది. శుక్రవారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేప ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేప మందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉబ్బస వ్యాధిగ్రస్తులు ఒకరోజు ముందే నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానానికి చేరుకున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల నుంచి 10 అర్ధరాత్రి వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలీస్ అధికారులు ఆంక్షలు విధించారు.
అలాగే చేప మందు వచ్చే ప్రయాణీకుల కోసం 9, 10వ తేదీలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, ఎంజీబీఎస్, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి ప్రాంతాల నుంచి దాదాపు 50 బస్సులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతల నుంచి 80 బస్సులు ఏర్పాటు చేశారు.

# పాలనలో... జవాబుదారీతనం

**మొదటిపేజీ తరువాయి..**
ప్రతి మలుపులో జవాబుదారితనమి, ప్రతి అడుగులో ప్రజల భాగస్వామ్యం అంటూ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. సీఎం కేసీఆర్ ఈ దశాబ్ద కాలంలో చేపట్టిన పాలనా సంస్కరణలు.. వచ్చే శతాబ్దికీ ఆచరించాల్సిన అడుగుజాడలని చెప్పారు. సంక్షేమ ఫలాలే కాదు, సంస్కరణ ల ఫలాలు కూడా ప్రజలందరికీ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మాత్రమే సొంతమని పేర్కొ న్నారు. మీకు పాలన చేతకాదు అని అన్నోళ్లే.. మన పాలనా సంస్కరణలు చూసి మనసారా మెచ్చుకుం టున్న అరుదైన తరుణం ఇదని, తమ గుండెలనిండా దీవిస్తున్న అపూర్వమైన సందర్భమని వెల్లడించారు.
టీఎస్-ఐపాస్ విధానంతో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామమని తెలిపారు. భూమి చుట్టూ అల్లుకున్న సవాలక్ష చిక్కుముళ్లను విప్పేందుకు ప్రజల కోసం ప్రయోగించిన బ్రహ్మాస్త్రమే ధరణి అని వెల్లడించారు.
దశాబ్దాలుగా పాలకుల గుప్పిట్లో బందీ అయిన అధికారాన్ని ప్రజల చేతికి అందించడమే పరిపాలనా సంస్కరణల పరమార్థమని చెప్పారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ నుంచి నూతన కలెక్టరేట్ల నిర్మాణం వరకూ.. తండాలు, గ్రామపంచాయతీల నుంచి నూతన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల వరకూ.. తెలంగాణలో సాగిన ప్రతి సంస్కరణ పథం.. భవిష్యత్ తరాలకు వెలకట్టలేని ఆభరణమని తెలిపారు. విద్యుత్ దీపాలతోనే కాదు.. విద్యతో కూడా ప్రతి ఇంట్లో వెలుగులు నింపొచ్చన్న విప్లవాత్మక మైన సంస్కర ణలు, విద్యారంగాన్ని తీర్చిదిద్దే వినూత్న ఆలోచనలని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖలో తెచ్చిన సంస్కరణలు పల్లె సీమలకు ప్రగతి రథ చక్రాలుగా నిలిచాయన్నారు. మున్సిపల్ శాఖలో అవినీతి మురికిని కడిగి పారేసిన సంస్కరణల పథం దేశంలోనే సరికొత్త అధ్యాయమని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. శరవేగంగా పరుగులు పెడుతున్న మన తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఆధునిక సంస్కరణలే పునాదిరాళ్లని చెప్పారు. నాడు పరిశ్రమ రావాలంటే.. 'నీకెంత–నాకెంత' అనే దుర్మార్గపు విధానం ఉండేదని, నేడు పరిశ్రమ పెట్టాలంటే.. నువ్వు పెట్టే పెట్టుబడి ఎంత?, మా తెలంగాణ యువతకు దక్కే ఉద్యోగాలెంత.. అని అడుగుతున్నామని అన్నారు. బాబాసాహెబ్ చూపిన బాటలో మన తెలంగాణ.. మనం తెచ్చుకున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. సుపరి పాలనలో స్పీడ్ పెంచేందుకు.. నూతన సచివాలయాన్ని కట్టుకున్నామని, దానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును సగర్వంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రపంచంలోనే ఎత్తయిన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించుకున్నామని, సమున్నత విజ్ఞానమూర్తిని గుండెలనిండా గౌరవించుకున్నామని వెల్లడించారు. ఆయన ఆశయాలే స్ఫూర్తిగా.. సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధే ఆలంబనగా సాగిన తొమ్మిదేండ్ల సుపరిపాలన ప్రస్థానంలో గ్రామ సచివాలయం నుంచి రాష్ట్ర సచివాలయం వరకూ భాగస్వాములైన ఉద్యోగులకు, యావత్ ప్రభుత్వ యంత్రాంగానికి.. సుపరిపాలన సైనికులందరికి పేరుపేరునా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఈశాన్యం వరకు విస్తరించిన నైరుతి

**మొదటిపేజీ తరువాయి..**
రుతుపవనాలు విస్తరించనున్నా యని పేర్కొంది. కాగా తూర్పు మధ్య అరేబియా సముద్రంలో కొనసాగుతున్న అతి తీవ్ర తుఫాన్ 'బిపర్జాయ్' శనివారం రాత్రికి అసాధారణ తీవ్ర తుఫాన్‌గా బలపడనున్నది. ఈ క్రమంలో వాయువ్యంగా దిశ మార్చుకుని ఆదివారానికి స్వల్పంగా బలహీనపడి అతితీవ్ర తుఫాన్‌గా మారనున్నదని పేర్కొంది. ఈనెల 15వ తేదీ వరకు అతి తీవ్రతుఫాన్ సముద్రంలో



కొనసాగుతుందని వివరించింది. అరేబియా సముద్రంలో బిపర్‌జాయ్ భారీ తుఫాన్ కొనసాగుతోంది. ఈ తుఫాన్ గుజరాత్ వైపుగా వెళ్తున్న కారణంగా ఈ రోజు ఏపీలో వేడి గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ రోజు సాయంత్రం, రాత్రి సమయంలో రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే ఈ రోజు సాయంత్రం దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతం నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు ఉంటాయని వెల్లడించింది. ఉభయ గోదావరి, ఏలూరు, కొనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షాలుంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఃపర్‌జాయ్ తుఫాన్ ముప్పు తీవ్రమవుతోంది. వచ్చే ఇరవై నాలుగు గంటల్లో ఈ తుఫాన్ మరింత బలపడి ఉత్తర ఈశాన్య దిశగా కదులుతుందని భారత వాతావరణ శాఖ నేడు (శనివారం) తెలిపింది. ప్రస్తుతం తూర్పు, మధ్య అరేబియా సముద్రానికి సమీపంలో తుఫాన్ ఉందని.. దీని వల్ల అరేబియా సముద్ర తీరంలోని వల్సాద్ నగర తితాల్ బీచ్ వద్ద అలలు ఎగిసి పడుతున్నాయని ఐఎండీ అధికారులు చెప్పారు. ఈ తుఫాన్ ముప్పు పెరుగుతున్నందున ఐఎండీ అప్రమత్తం చేస్తోంది.



## 9 ఏళ్లలో అనేక పాలనా సంస్కరణలు

**మొదటిపేజీ తరువాయి..**
రాష్ట్రంలో సుపరి పాలన అందిస్తున్నాం. గతంలో 10 జిల్లాలు ఉండేవి. స్వరాష్ట్రంలో 33 జిల్లాలు చేసుకున్నాం. కొత్త మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం. అధికార వికేంద్రీకరణతో పరిపాలన ప్రజలకు చేరువ చేశామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి. అప్పుడే ఏ ప్రభుత్వమైనా ప్రజల మన్ననలు పొందుతోంది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర జనాభా సుమారు 4 కోట్లు అయితే .. కోటి 25 లక్షల మంది హైదరాబాద్‌లో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం పని చేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజల సమస్యలు స్థానికంగానే అధికారులు పరిష్కరించాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు రావడమంటే ఆ వ్యవస్థలో లోపమున్నట్లు లెక్క కేటీఆర్ తెలిపారు. కరోనా టైంలోనూ హైదరాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగాయని కేటీఆర్ గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది చేసిన పని చరిత్రలో నిలిచిపోతది. మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేయడం థ్యాంక్‌లెస్ జాబ్. స్వచ్ఛ హైదరాబాద్‌కు ప్రజల సహకారం అవసరం. పురపాలన అనే మాటలోనే ప్రజల భాగస్వామ్యం ఇమిడి ఉంది. ప్రపంచంలో అద్భుతమైన టోక్యో నగరంలా హైదరాబాద్ మారాలి. తెలంగాణ వచ్చినప్పటికీ, ఇప్పటికీ హైదరాబాద్ ఎంతో మారిందని కేటీఆర్ వివరించారు. హైదరాబాద్‌లో ప్రతి రోజు 8 వేల మెట్రిక్ టన్నుల చెత్తను లిఫ్ట్ చేస్తున్నాం అని మంత్రి తెలిపారు. పొడి చెత్త ద్వారా కరెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. తడి చెత్త ద్వారా రూ. 200 కోట్లు సంపాదిస్తున్నాం. హైదరాబాద్‌లో మురుగునీటిని శుద్ధి చేస్తున్నాం. నగరంలో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బ్రహ్మాండమైన రైతు వేదికలు నిర్మించామని కేటీఆర్ చెప్పారు. పల్లె, పట్టణ ప్రగతితో గ్రామాలు, నగరాల రూపురేఖలు మారిపోయాయి. దేశంలో 3 శాతం కంటే తక్కువ జనాభా ఉన్న తెలంగాణ జాతీయ అవార్డుల్లో 30 శాతం సాధించింది. సీఎం కేసీఆర్ ఇచ్చిన ధైర్యంతో మిషన్ భగీరథను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అభివృద్ధికి నమూనాగా.. తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి..**
దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ పథకాలు లబదిదారులకు అందడం లేదన్నారు. కొన్ని ఇండ్లలో రెండు, మూడు పథకాలు అందుతున్న లబ్దిదారులున్నారన్నారు. మేము ప్రజలకు చేసినవి మాత్రమే చెబుతున్నామన్నారు. రైతుబంధు వచ్చిన తర్వాత రైతులకు పెట్టుబడి సమస్య తీరిందన్నారు. గ్రామాల్లో ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వం స్థలం అందజేస్తుందని, అందులో స్వంతంగా ఇల్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షల ఇంటి పథకం మంజూరు చేస్తామన్నారు. జూన్ 26న గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందజేస్తామన్నారు. ఈ భూములకు కూడా రైతుబంధు, రైతుబీమా వర్తిస్తుందన్నారు. పేదింటి ఆడ బిడ్డలకు మేనమామ లాగా కెసిఆర్ లక్ష 116 అందజేస్తున్నారని కెసిఆర్ హ్యాట్రిక్ విజయంతో మూడవ సారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసిఆర్ సహాయ, సహకారాలతో ఎన్నో విధాలుగా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మంచి పాలనను అందిస్తున్నారన్నారు. విమర్శలు చేసే వారికి అభివృద్ధితోనే గుణపాఠం చెబుతామన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధ్యమని, పనిచేసే వారికే ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. తెలంగాణ రాష్ట్రం సంక్షేమానికి చిరునామాగా మారిందని, ఇక్కడ అమలవుతున్న పథకాలు దేశంలో మరెక్కడా లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందిన లబ్ధిదారులు తమ అనుభవాలను వివరించడంగా.. స్పీకర్ పోచారం భావోద్వేగానికి గురయ్యారు. ప్రజలందరూ తనవారని ఆలోచించే వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి, సంక్షేమం తెలియదని, సోషల్ మీడియా, వాట్సాప్‌లో ప్రచారం చేసుకోవడం ఒక్కటే తెలుసునని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన పెన్షన్ ఎంగిలి మెతుకుల లాంటిదని అన్నారు. బీడీ పరిశ్రమ మూతపడుతున్న తరుణంలో లక్షలాది మంది కార్మికులకు పెన్షన్ అందజేసి రాష్ట్ర ప్రభుత్వం కొండంత



ధైర్యం ఇచ్చిందన్నారు. ఇతర రాష్ట్రాలు బీడీ కార్మికులకు ఇచ్చిందేమిలేదన్నారు.సంక్షేమం అంటే ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ సహాయం చేయడమేనని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, గౌడన్నలతోపాటు ఒంటరి మహిళలకు ప్రభుత్వం ఆసరాగా నిలబడిందని అన్నారు.
బోదకాలు, డయాలసిస్ బాధితులకూ ప్రతినెలా పెన్షన్ అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కిడ్నీ బాధితులు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం 33 జిల్లాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారని తెలిపారు. తెలంగాణ పథకాలకు ఆకర్షితులై మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు.

# తెలంగాణలో గణనీయమైన పురోగతి

**మొదటిపేజీ తరువాయి..**
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో దేశంలో మరే రాష్ట్రం సాధించని అభివృద్ధిని తెలంగాణ సాధించిందని శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవంగా పాటించారు. ఈ సందర్భంగా ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి సీఎస్ శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీజీపీ అంజనీ కుమార్, ప్రిన్సిపల్ సీసీఎఫ్ డోబ్రీయల్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.
ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, సుపరిపాలన, శాంతి భద్రతల పరిరక్షణ ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా ఆయా రంగాల్లో రికార్డు స్థాయిలో పురోగతి ఉందని వివరించారు. 2014కు ముందు హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ ప్రాంతంలో వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి ఉండేది. వాటర్ ట్యాంక్‌లకు కూడా పెద్ద ఎత్తున పైరవీలు చేయాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని తెలిపారు. గతంలో వేసవి కాలం వచ్చిందంటే జిల్లా కలెక్టర్లతో సహా ప్రభుత్వం సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లు రూపొందించే విధానం ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని ఆమె పేర్కొన్నారు. ఈ 9 ఏండ్లలో ఎన్నో అద్భుతాలు సృష్టించామని, దీనికి ప్రధాన కారణం సీఎం కేసీఆర్ ప్రణాళికలేనని స్పష్టం చేశారు. తెలంగాణ



రాష్ట్రంలో గ్రీన్ రెవల్యూషన్ అనేది ఒక గొప్ప కార్యక్రమమని, హరితహారంలో నాటిన మొక్కల్లో దాదాపు 90 శాతం మొక్కలు మనుగడ సాధించడం ఒక అద్భుతం అని అన్నారు. రాష్ట్రంలో ప్రసూతి మరణాలలో గణనీయమైన తగ్గుదల సాధించామని, ఇమ్యూనైజేషన్ పెరిగిందని, వైద్య ఆరోగ్య రంగంలో అద్భుతాలు చూశామని తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను 21 రోజులు నిర్వహించేందుకై రూపకల్పన చేయగా, ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తోందన్నారు. తన 34 ఏండ్ల సర్వీసులో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్నా అభివృద్ధి గతంలో చూడలేదని, దీనికి కారణం, ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి అంకిత భావంతో పనిచేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యదర్శులు తమ తమ శాఖలు సాధించిన విజయాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. వైద్య ఆరోగ్య రంగంలో సాధించిన విజయాలు, మార్పులపై వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి, వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మ మార్పులపై వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, మున్సిపల్ పరిపాలనలో ప్రవేశ పెట్టిన టీఎస్ బీపాస్‌పై మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, విద్యుత్ రంగంలో సంస్కరణలపై ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, రాష్ట్రంలో ఆర్థిక రంగ సంస్కరణలపై ఆర్థిక, ప్రణాళికా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్య రంగంలో మార్పులపై విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్య, ధరణి పోర్టల్‌పై రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, ఐటీ, పరిశ్రమల అభివృద్ధిపై ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పవర్ పాయింట్ ద్వారా వివరించారు.



# గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ సేవలు విస్తృతపరచాలి

## ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**భీమదేవరపల్లి జూన్ 10 (ప్రజామంటలు):** లయన్స్ డిస్ట్రిక్ట్ 320 ఏఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి అధికార పర్యటన సందర్భంగా స్థానిక ఎస్ఆర్కె పాఠశాలలో చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతంగా చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు చేపట్టవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా జిల్లా కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి ప్రెసిడెంట్ ఉప్పుల ప్రవీణ్ కుమార్, కార్యదర్శి మోర కుమార్, ఊసకోయిల కిషన్, ఉడుత శ్రీనాథ్, ఊసకోయిల ప్రకాష్ పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రశంసాపత్రం అందుకున్న విజయ

**భీమదేవరపల్లి జూన్ 10 (ప్రజామంటలు):** మంచిర్యాల ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో 500 మందికి 30 రోజులపాటు వ్యక్తిత్వ వికాస నైపుణ్య శిక్షణ ఇచ్చారు. అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 68 మందికి కరీంనగర్ లో రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. సఖి కేంద్రం ఫ్యామిలీ




కౌన్సిలర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మెరుగైన ప్రతిభ కనబరిచిన భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామానికి చెందిన కొయ్యడ విజయను ప్రశంసా పత్రం మెమొంటోతో సత్కరించారు. శిక్షణలో తనకు మెలకువలు నేర్పిన అర్జున్, రాజేందర్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పరామర్శించిన డా.కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల టౌన్ జూన్ 10 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన ఆమందు గంగాధర్ ఇటీవలే బోర్ మోటార్ రిపేర్ చేస్తుండగా దురదృష్టవశాత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులను అదేవిధంగా నిన్న తాటి చెట్టు పై నుండి జారీ పడి మృతి చెందిన తుమ్మల



పురుషోత్తం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన ప్రముఖ వైద్యులు యువ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. వీరి కుటుంబాలకు ప్రభుత్వం తరుపున రావాల్సిన రైతు భీమా మరియు గీత కార్మికుల భీమా త్వరగా వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల మండల ఎంపిపి తోట నారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దారి శెట్టి రాజేష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రశాంత్, యూత్ అధ్యక్షులు నరేష్, నాయకులు అచ్చ చంద్ర శేఖర్, రఘు, సాయి, రాజేందర్, ప్రణీత్, అంజయ్య, హన్మండ్లు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షునిగా గాజంగి లక్ష్మీపతి

**కోరుట్ల టౌన్ జూన్ 10 (ప్రజామంటలు):** జాతీయ చేనేత ఐక్య వేదిక కోరుట్ల మండల అధ్యక్షునిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన గాజంగి లక్ష్మి పతిని జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు అవ్వారు మల్లిఖార్జున్, మాడా రాజా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా లక్షిపతి మాట్లాడుతూ ఈ నియామ్మకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. చేనేత సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



# మాదిగ ఉద్యోగులు ఏకం కావాలి

**జనగామ జూన్ 10 (ప్రజామంటలు):** మాదిగ ఉద్యోగులు ఏకం కావాలి వర్గీకరణ సాధన పోరాటంలో భాగం కావాలని ఎం.ఇ.ఎఫ్ కోరింది. మాదిగ ఉద్యోగస్తుల సమావేశం ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అధ్యక్షత నిర్వహించగా ఎం.ఇ.ఎఫ్. ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మందరాజు మాదిగ, జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ, చెప్పాల ప్రసాద్ మాదిగలు ముఖ్య అతిథులుగా పాల్గొని 2023 ఎం.ఇ.ఎఫ్. డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన పోరాటంలో మాదిగ ఉద్యోగులను సమాయత్తం చేయడంలో భాగంగా ప్రస్తుతం 29 ఏళ్ల ఉద్యమ ఆకాంక్ష చివరి దశకు చేరిన ఈసందర్భంలో జరగబోయే అంతిమ యుద్ధంలో మాదిగ ఉద్యోగస్తులు నిర్వర్తించాల్సిన కర్తవ్యాన్ని, బాధ్యతను గుర్తుచేస్తూ, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగస్తులు హెల్త్ డిపార్ట్మెంట్ పల్లె ఉదయ్ మాదిగ, ఫారెస్ట్ డిపారట్మెంట్ ప్రభాకర్ మాదిగ, ఎస్.సి వెల్ఫేర్ సినియర్ అసిస్టెంట్ సుద్దాల కుమారస్వామి మాదిగ, ప్రభుత్వ టీచర్లు ముచ్చాల వెంకన్న, జీడి రత్నాకర్, నిర్మాల రాములు మాదిగ, శాడ రవి మాదిగ, మున్సిపల్ ఉద్యోగి పులి శేఖర్ మాదిగ, హెల్త్ డిపార్ట్మెంట్ రాజు మాదిగ, కాకి అశోక్ మాదిగ, జిల్లా కన్వీనర్ వపైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా నాయకులు సందెన రవీందర్ మాదిగ, సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రన్‌ను విజయవంతం చేయాలి: ఎస్పీ భాస్కర్



**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 12న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ రన్‌లో విద్యార్థులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

**ధర్మపురిలో....** ధర్మపురి కేంద్రం లోని టెంపుల్ నంది చౌరస్తా నుండి అంబేద్కర్, వివేకానంద, విగ్రహాల నుండి టెంపుల్ నంది చౌరస్తా వరకు తేదీ 12-06-2023 ఉదయం 6:00 నిమిషాలకు తెలంగాణ రన్ ప్రారంభం కావడం జరుగుతుంది.

**ముఖ్య అతిథి:** సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్

జగిత్యాలలో.... జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద గల మినీ స్టేడియం నుండి మున్సిపల్ పార్క్ వరకు తేదీ 12-06-2023 ఉదయం 6:00 నిమిషాలకు తెలంగాణ రన్ ప్రారంభం కావడం జరుగుతుంది. ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొననున్నారు.

**కోరుట్లలో.....** కోరుట్ల లోని జగిత్యాల రోడ్ శ్రీకృష్ణ మందిర్ నుండి నంది చౌరస్తా వేములవాడ రోడ్ వరకు వరకు తేదీ 12-06-2023 6:00 నిమిషాలకు తెలంగాణ రన్ ప్రారంభం అవుతుంది.

**ముఖ్య అతిథి:** కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శాసనసభ్యులు కోరుట్ల నియోజకవర్గం

కావున ఇందులో పాఠశాల, కళాశాలల విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, ప్రజలు ఉదయం 6 గంటల వరకు స్వచ్ఛందంగా తెలంగాణ రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

# పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం చేసిన శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యములో సేవా కార్యక్రమములో ఒక భాగముగా చేస్తున్నందున శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ద్వారా రూ. 10,000 (పదివేలు) ఆర్థిక సహాయం చేయడం జరిగింది. గీతా సిల్క్ హౌజ్ అధినేత



ఆడపిల్లల పెండ్లి విషయములో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమములో కొంత ఆర్థిక సహాయమును అందించుటకై ఈ స్వచ్ఛంద సేవాసంస్థను నెలకొల్పినాము. ఇట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం నిరుపేద కుటుంబానికి చెందిన ఆకేని అంజయ్య భూలక్ష్మి ల ఏకైక పుత్రిక అనూష జగిత్యాల వీక్లి బజార్ మం %డ% జిల్లా జగిత్యాల వివాహము కీ.శే. కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థము వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి పట్టుచీరను అందించడం జరిగింది. కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్, సంగీత శ్రీనివాసు, కొమాకుల సుదర్శను, జోగ మల్లేశం, అలుస దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సహారా కంపెనీ ద్వారా మోసపోయిన ఏజెంట్లు, డిపాజిటర్లు

**కోరుట్ల టౌన్ జూన్ 10 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గంలో పట్టణంలో సహారా కంపెనీ ద్వారా, మోసపోయిన ఏజెంట్లు, కస్టమర్లు. భారతదేశంలో కంపెనీ నడుస్తుంది 17 కోట్లు కస్టమర్లు ఉన్నారు. 12 లక్షల మంది ఏజెంట్లు, కంపెనీలో పని చేస్తున్నారు, లక్ష కోట్లు పనిచేస్తున్న గత పది సంవత్సరాలు సహారా కంపెనీ లో పనిచేస్తున్న ఏజెంట్లకు డబ్బులు చెల్లించకుండా మోసం చేస్తున్నారు. ఇక్కడ ఉన్న ఏజెంట్లను, డబ్బు కట్టిన కస్టమర్లు ,బాధితులను , యజమాన్యం పట్టించుకోవడం లేదు. కొంతమంది ఏజెంట్లు ఆత్మహత్య




పొదుపు చేయడం జరిగింది. సహారా ఇండియా బ్రాంచ్ ఆఫీస్ ముందు ఏజెంట్ల ధర్నా. గడువు ముగిసిన డిపాజిట్ల డబ్బులు ఖాతాదారులకు చెల్లించాలని డిమాండ్. ఫౌండర్ సుబ్రత రాయ్ దిష్టిబొమ్మ దహనం. బ్రాంచ్ ఆఫీస్ తలుపులు తెరవడం లేదని , దొంగ చాటుగా వస్తూ పోతున్న బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వర్ మోసపోయిన 150 మంది ఏజెంట్లు, దాదాపు 10 వేల మంది డిపాజిటర్లు. పట్టణంలోని కొన్ని సంవత్సరాలుగా సహారా కంపెనీ అన్నది నడుస్తున్నది. బాధితులు ప్రైవేట్ కంపెనీలో కొంచెం సొమ్మును జమ చేస్తున్నారు. మరియు పట్టణంలో చేసుకుంటున్నారు.

యజమాని ఇప్పటికైనా ఏజెంట్లను పట్టించుకోవాలి డిమాండ్ చేశారు. సహారా కంపెనీలో పని చేస్తున్న ఏజెంట్ జీతం చెల్లించాలి, కస్టమర్లు సొమ్ము తిరిగి చెల్లించాలి. సహారా కంపెనీ ఉన్న ఏజెంట్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బైండ్ల నారాయణ, జక్కుల గణేష్, ముత్యాల నరేష్, తుమ్మనపల్లి రామస్వామి, వోటాకారి ప్రసాద్, రాజ్ కుమార్, నాంపల్లి ప్రభాకర్, సహారా కంపెనీ ద్వారా మోసపోయిన ఏజెంట్లు, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అఖండ శ్రీ లలితా సహస్ర నామ పారాయణం

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** నవదుర్గ సేవా సమితి వారి అమ్మవారి పీఠం ఎన్నో సంవత్సరాలుగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పూజలు



అందుకుంటున్నది. అట్టి దుర్గామాత పీఠం గత రెండు రోజుల క్రితం గోవింద్ పల్లె, మోతే, శివార్లలో నూతనంగా నిర్మాణం అవుతున్న, దుర్గామాత భవనంలో ప్రతిష్ఠించడం జరిగింది. ఈ సందర్భం పురస్కరించుకొని ఆరు రోజులపాటు 9 జూన్ నుండి 14 జూన్ వరకు నిర్విరామంగా అఖండ శ్రీ లలితా సహస్రనామ పారాయణ మహా యజ్ఞం జరపడానికి నిశ్చయించారు. వందలాది మంది మహిళలు పగలు, మరియు వందలాది మంది భక్తులు రాత్రిపూట నిర్విరామ శ్రీ లలితా సహస్రనామ పారాయణం జరపడానికి నిశ్చయించారు. నిర్విరామంగా జరుగుతున్న ఈ మహా యజ్ఞంలో పాల్గొంటున్న భక్తులకు ఉదయం అల్పాహారం, పగలు భోజనం, రాత్రి అల్పాహారం, మరియు 24 గంటల పాటు మంచినీరు , చాయ్ అందిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవాసమితి సభ్యులు వివిధ సత్సంగాల మాతలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిజేఎంఏ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల రాజేష్

**కోరుట్ల టౌన్ జూన్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల సంఘం (టిపిజేఎంఏ) సర్వ సభ్య సమావేశం శుక్రవారం సాయంత్రం కరీంనగర్ లో జరిగింది. ఈ సమావేశం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల పట్టణ మాస్ట్రో జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ ను మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పీఆర్బీఎం కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన వారిని రాష్ట్ర భాద్యులు డా. వి. నరేందర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మహిపాల్ రెడ్డి సన్మానించారు.




# దళిత, బహుజన, మైనారిటీ వర్గాల్లో కాంగ్రెస్ పార్టీని విస్తరణే లక్ష్యం

**కరీంనగర్ జూన్ 10 (ప్రజామంటలు):** చొప్పదండి నియోజకవర్గం లీడర్ షిప్ డెవలప్ మెంట్ మిషన్ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నటువంటి 31 ఎస్సీ, ఎస్టీ



నియోజకవర్గాలలో 100% కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లీడర్ షిప్ డెవలప్ మెంట్ మిషన్ ముఖ్య ఉద్దేశమని, గ్రామ గ్రామాణ ఉన్నటువంటి ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ మహిళల కొత్త తరం నాయకత్వాన్ని వెలికి తీసి బూత్ వారిగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి, సైనికులలా పనిచేయడానికి కార్యాచరణ తీసుకొంటున్నామని శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమానికి హాజరైన పార్టీ శ్రేణులకు గ్రామీణ స్థాయి నుండి ఎస్.సి, ఎస్.టి, ఓబీసీ, మైనారిటీ వర్గాల నాయకత్వ బలోపేతంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ నాయకులు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, చిగురు శకుంతల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, బొమ్మెరవేని తిరుపతి, వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, చిప్ప చక్రపాణి, నాయకులు రామిడి రాజిరెడ్డి, కొలిపాక స్వామి, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల సంఘ భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘ సభ్యులకు సొంత భవనం లేనందున జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘ భవనానికి 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా



స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యం మహేష్, కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, ఆరే తిరుపతి, జంగిలి రాజేష్, జిట్టవేణి అరుణ్ కుమార్, శ్రీనివాస్, బొజ్జ నరసయ్య, యుద్ధం శ్రీనివాస్, మహేష్, రాజేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విధానంలో కొరవడిన ప్రణాళిక!

తెలంగాణలో దశమ ఆవిర్భావ వార్షికోత్సవాలు.. ఎపిలో రైతు సంక్షేమ పేరుతో ఆర్బీకెలో అన్నీ ఏర్పాట్లు ఉన్నాయన్న ప్రకటనలు..కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. వ్యవసాయ ముఖచిత్రం మారినా... ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరా ఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. స్వాతంత్ర్యం లభించి ఏడున్నర దశాబ్దాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసు కోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఇబ్బడిముబ్బడిగా ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలి. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పో రేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివా చీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణం గా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో




ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృ ద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. ధాన్యం కొనుగోళ్ల వ్యవహారన్ని పక్కన పెట్టిన టిఆర్ఎస్ ఎందుకు దీనిపై రాజకీయం చేస్తోందన్నది ముఖ్యం. ఇప్పుడు తెలంగాణలో ప్రధానంగా చేయా ల్సింది ధాన్యం కొనుగోళు మాత్రమే. బియ్యం సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని కేంద్రం పార్లమెంట్ వేదికగా ప్రకటించింది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలు ప్రకటించారు. ఇకపోతే నీటి సౌకర్యం కల్పించి, 24 గంటల విద్యుత్ ఇస్తూ..రైతుబంధు ద్వారా ఆదుకుంటా మని చెబుతున్న సిఎం కెసిఆర్ ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్వయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ఇది ప్రభుత్వం.. పార్టీల మధ్య పోరాటం కాదని గుర్తించడం లేదు. ఇది ప్రభుత్వాల మధ్య యుద్ధం మాత్రమే కాగలదు. గిట్టుబాటు ధర చెల్లించి రైతు నుంచి పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వాలు పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్న తీరు దారుణం కాక మరోటి కాదు. పార్టీల మధ్య జరుగుతున్న పోరులో రైతులు అయోమయంలో పడిపోతున్నారు. తెలంగాణలో ఉన్నట్టుండి పంట పెరగడం ఒక కారణం అయితే.. ఆ స్థాయిలో కొనుగోళ్లు జరగకపోవడమే సమస్యకు అసలు కారణంగా మారింది.ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళిక తో ముందుకు రావడం లేదు. రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురియడంతో.. సాగు విస్తీర్ణం పెరగడం, పుష్కలంగా పంటలు పండుతున్నాయి. వరి పెద్ద మొత్తంలో సాగు చేస్తున్నారు.. అయినా ధాన్యం ధరలు మాత్రం సామాన్యులకు అందుబాటులో ఉండడం లేదు. ఈ వ్యత్యాసాలను గమనించి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి.

## మారిషస్ దీవిలో తెలుగు దివ్వె - సర్ అనిరుధ్ జగన్నాథ్

ప్రపంచ దేశాలలో తెలుగు కుటుంబాల మూలాలుగల అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వారు ఎందరో ఉన్నారు. ఆంధ్రావని నుండి వలస వెళ్ళి, పలు దేశాలలో రాజకీయాలలో రాణిస్తూ వివిధ పదవులు పొందిన, పొందుతున్న వారెందరో ఉన్నారు. అయితే ఒక దేశ రాజకీయాలను ప్రభావితం చేసి, రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి, ఆ దేశ సర్వోన్నత అధ్యక్ష పదవి పొందడం సామాన్య విషయం కానేకాదు. అలాంటి నేపద్యం కలిగిన మహొన్నత వ్యక్తి అనిరుధ్ జగన్నాథ్. మారిషస్ దేశానికి పదేళ్ళపాటు అధ్యక్షుడుగా, పద్దెనిమిదేళ్ళ పాటు ప్రధాన మంత్రిగాను పనిచేసిన అరుదైన, అపూర్వమైన, అనితర సాధ్యమైన ఘనత సర్ అనిరుధ్ జగన్నాథ్ కే దక్కింది.

మారిషసు ఆఫ్రికా ఆగ్నేయ తీరంలో 2,000 కి.మీ (1,200 మై) దూరంలో ఉంది. 19 ళీ 58.8 'నుండి 20 ళీ 31.7' దక్షిణ



అక్షాంశం, 57 ళీ 18.0 'నుండి 57 ళీ 46.5' తూర్పు రేఖాంశం మధ్య ఉంటుంది. ఇది 65 కి.మీ(40 మై) పొడవు, 45 కి.మీ (30 మై) వెడల్పు ఉంటుంది. ప్రారంభంలో డచ్చి కాలనీ (1630–1710) తరువాత ఫ్రెంచి కాలనీ (1715–1810)గా ఉండి తరువాత బ్రిటిషు కాలనీగా మారి 1968 వరకు బ్రిటిషు ఆధీనంలో ఉండి తరువాత స్వతంత్రం పొందింది.

1835లో బానిసత్వ నిర్మూలన నిర్ణయం జరిగాక, మారిషస్ సమాజం, ఆర్థిక వ్యవస్థ, ప్రజా జీవితాలపై ప్రభావం చూపాక, చాలామంది వ్యవసాయ కూలీలుగా, చెరుకు తోటలో పని చేసేందుకు మారిషస్ కు తీసుకెళ్ల బడినారు. 1834 –1921 మధ్య కాలంలో దాదాపు ఐదు లక్షల మంది ఇలా బ్రతుకు తెరువు కోసం వెళ్లారు. వారు చక్కెర ఎస్టేట్ లలో, కర్మాగారాలలో, రవాణా, నిర్మాణ రంగాలలో పని చేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి సేవలు చేసేందుకు, ఒప్పంద సేవకులుగా పని చేసేందుకు ప్రవేశించిన తొలి దేశం మారిషస్ కావడం గమనార్హం.

అలా కుటుంబం 1850లో ఉత్తర ప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలోని రాస్డా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని అతిల్పురా గ్రామానికి చెందిన కొందరు మారిషస్ ద్వీపానికి వ్యవసాయ కూలీలుగా వలస వెళ్ళారు. బ్రిటిష్ ప్రభుత్వం చెరకు సాగు కోసం ఓడ ద్వారా తీసుకెళ్లిన వారిలో విదేశీ యాదవ్ ఒకరు. విదేశీ యాదవ్ కార్మికుడి కుమారుడైన అనిరుధ్ జగన్నాథ్1930 మార్చ్ 29న ఒక యాదవ కుటుంబంలో జన్మించారు. అనిరుధ్ జగన్నాథ్ రాజకీయ జీవితం 1963లో ప్రారంభమైంది. తొలిసారిగా 1963లో లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. మారిషస్ స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు లండన్ వేదికగా 1965లో జరిగిన రాజ్యాంగ సదస్సులో ఆయన పాల్గొన్నారు. 1968లో బ్రిటిషు ఆధీనంనుండి విముక్తి కలిగి స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందింది. అనిరుధ్

మిలిటెంట్ సోషలిస్ట్ మూమెంట్ పార్టీని స్థాపించి, మారిషస్ రాజకీయాలలో సుస్థిర స్థానం ఏర్పరచు కున్నారు. మారిషస్ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి, ఆధునిక మారిషస్ నిర్మాతగా చరిత్రకెక్కారు.

అనిరుద్ 1982 నుంచి 2017 మధ్య ఆరుసార్లు మారిషస్ ప్రధాని పదవిని చేపట్టారు. తొలిసారి 1985 నుంచి 1995, తర్వాత 2000 నుంచి 2003, 2014 నుంచి 2017 వరకు ప్రధానిగా ఉన్నారు. 2003 నుంచి 2012 వరకు అధ్యక్షుడిగా పనిచేశారు. 2017లో కుమారుడు ప్రవింద్‌కు మార్గం సుగమం చేస్తూ ఆయన పదవి నుంచి తప్పుకొన్నారు. అలా ప్రస్తుత మారిషస్ ప్రధాని ప్రవీంద్ కుమార్ అనిరుధ్ జగన్నాథ్ కుమారుడే కావడం గమనార్హం. మారిషసు ప్రజలలో బహుళ సంప్రదాయాలు, బహుళ మతాలు, బహుళ సంస్కృతులు, బహుళ భాషలకు చెందిన ప్రజలు ఉన్నారు. ద్వీప దేశ ప్రభుత్వం వెస్టు మినిస్టరు పార్లమెంటరీ సిస్టం విధానంలో రూపొందించ బడింది. అక్కడ ఉన్న 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగువాళ్లు ఉంటారు. అనిరుధ్ జగన్నాథ్‌కు తమ పూర్వీకుల జన్మభూమి అయిన భారత దేశమంటే అమితమైన ప్రేమాభిమానా లుండేవి. భారత్ %--% మారిషస్ దేశాల మైత్రీ బంధానికి ఆయన బంగారు బాటలు వేశారు.

అనిరుధ్ జగన్నాథ్ నాయకత్వంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 1980 డిసెంబర్ 10వ తేది నుంచి 13వ తేది వరకు మారిషస్?లోని మోకా నగరంలో మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూటులో ఘనంగా జరిగాయి. ఆశించిన రీతిలో ఆనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహాసభలకు సరిగా సహకరించ కున్నా, చేయూత అందించక పోయినా, మారిషస్ ప్రభుత్వమే మొత్తం బరువు బాధ్యతలను తలకెత్తుకుని అపూర్వంగా ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడానికి కారకుడు అనిరుధ్ జగన్నాథ్.



-ఆర్కె సంగనభట్ల
9440595494


మారిషస్?లో ఏటా జరిగే తెలుగు పండుగలకు, ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలకు, జాతీయ నాటికల పోటీలకు స్వయంగా హాజరయ్యేవారు. 1981లో మారిషస్ తెలుగు కల్చరల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. తెలుగు భవనం నిర్మించడానికి పది ఎకరాల స్థలం కేటాయించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భక్తుడైన జగన్నాథ్ చాలాసార్లు పుట్టపర్తి వచ్చి వెళ్ళారు. ఆయన నేత్ర చికిత్సకు హైదరాబాద్ లోని ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూటును ఎంపిక చేసుకోవడం విశేషం.భారత ప్రభుత్వం ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసి, భారత సంతతికి చెందిన ఒక విదేశీ నేతను గౌరవించింది.మారిషస్ దేశానికి పదేళ్ళపాటు అధ్యక్షుడుగా, పద్దెనిమిదేళ్ల పాటు ప్రధాన మంత్రిగా పనిచేసిన సర్ అనిరుధ్ జగన్నాథ్ 2021 జూన్ 3న తమ 91వ ఏట పరమ పదించారు.

# రాష్ట్రంలో గమ్మత్తయిన రాజకీయాలు

రాష్ట్రంలో గమ్మత్తయిన రాజకీయాలు నడుస్తున్నాయి. బిజెపి డైలామాలో పడింది. కాంగ్రెస్‌లో ఊపు వచ్చింది. అయినా గెలుపు తమదే అన్న ధీమాలో అధికార బిఆర్ఎస్ ఉంది. కర్నాటక ఫలితాల తరవాత బిజెపి ఎదుగుదల అన్నది ఒక్కసారిగా మారిపోయింది. కర్నాటక ఫలితాల తరవాత పరిస్థితి తెలంగాణలో కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారు తోంది. కాంగ్రెస్ ఎదుగుదల కూడా టిఆర్ఎస్‌ను భయపెడుతోందా... అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కర్నాటక ఫలితం తరవాత టిఆర్ఎస్ రూటు మార్చడానికి కారణం ఏమిటి



అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాం శంగా మారింది. ధాన్యం విషయంలో అనవసర వ్యతిరేకతలను టిఆర్ఎస్ మూటగట్టుకుంటోందని గుర్తించడం లేదు. ఈ క్రమంలో బిజెపి బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు ఏవీ పనికి రావడం లేదు. ప్రజల్లో ఎందుకు వ్యతిరేకత ఉందో కూడా బిజెపి అగ్రనాయకత్వం గుర్తించడం లేదు. పార్టీలోకి వివిధ కారాణలతో చేరిన వారు ఇప్పుడు తమ దారి చూసుకుంటున్నారన్న భయం బిజెపిని వెన్నాడుతోంది. తెలంగాన బిజెపిలో రెండురకాల నేతలు ఉన్నారు. కొందరు స్వయంగా బిజెపిలో ఎదిగిన వారు కాకగా.. కొందరు వివిధ కారణాలతో ఆ పార్టీలో చేరిన వారు. వారిలో ఈటెల రాజేందర్, వివేక్, డికె అరుణ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి,దిలీప్ కుమార్ వంటి వారు ఉన్నారు. వీరంతా మళ్లీ పార్టీ వీడే ప్రమాదం ఉందన్న సంకేతాలు బిజెపికి వెళ్లాయి. వీరు తమరాజకీయ అవసరాల కోసం అటు కాంగ్రెస్ లేదా, ఇటు బిఆర్ఎస్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. బిఆర్ఎస్ కూడా పార్టీని వీడిన వారి విషయంలో పెద్దగా కఠినంగా ఉండాల్సిన అవసరం లేదు. అసవరమైతే వారిని తిరిగి వెనక్కి తెచ్చుకునే వ్యూహంలో ఉంది. ఈ క్రమంలో ఇతరపార్టీల నుంచి వచ్చి బిజెపిలో ఉంటున్న వారిని కాపాడుకునేందుకు బిజెపి యత్నాలు మొదలు పెట్టింది. వారికి పార్టీ పరంగా పదవులు అప్పగించి..ఇతరపార్టీల వైపుచూడకుండా చేయాలని చూస్తోంది. ఈ క్రమంలోనే ఈటెల, డికె అరుణ లాంటి వారికి పదవులు అప్పగించే ప్రయత్నాలు మొదలయ్యాయి.



ఇదే సందర్భంలో బీజేపీ పట్ల బిఆర్ఎస్ తప్పనిసరి పరిస్థితిలో తన విధానం మార్చుకోవాల్సి వచ్చింది. తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు దానిని సూచిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ వర్గాలలో ఫ్రెండ్లీ పార్టీగా పేరున్న తెలంగాణ రాష్ట్ర సమితి చివరకు ఎదరుదాడికి దిగే పరిస్థితి తెచ్చుకోవడం వెనక బిజెపి బలపడకుండా చూడలన్న లక్ష్యం తప్ప మరోటి కాదు. తెలంగాణలో పెరుగుతున్న బీజేపీ బలానికి నిదర్శనంగా విశ్లేషకులు ఈ పరిణామాలను చూస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా కమలం పార్టీ పుంజుకుంది. నిజామాబాద్‌లో బీజేపీ అభ్యర్థి చేతిలో కేసీఆర్ కూతురు కవిత ఓటమి పాలైంది. దాంతో టీఆర్ఎస్ అప్రమత్తమైంది. ఆ తర్వాత దుబ్బాక ఉప ఎన్నిక, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ ప్రదర్శన టీఆర్ఎస్‌లో గుబులు రేపింది. హుజూరాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ ఓటమి కేసీఆర్ కు పెద్ద షాక్ అని చెప్పాలి. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కేసీఆర్ ఆందోళనకు కారణం కావచ్చు. బహుశా ఆందుకే ఆయన జాతీయ పార్టీతో మోడీని ఢీకొనాలని తలచారు. కమ్యూనిస్టులను అక్కున చేర్చుకున్నారు, మునుగోడుతో వారు దగ్గరయ్యారు. అయితే కాలక్రమంలో వారిని తట్టుకోవడం కూడా కష్టమే. ఎందుకుంటే వారు సీట్లకోసం ఎంతకైనా తెగిస్తారు. ఇంతకాలం 2023 ఎన్నికల్లో బీజేపీయే తన ప్రత్యర్థిగా కేసీఆర్ డిసైడ్ అయ్యారని ప్రచారం చేస్తూ వచ్చారు. కర్నాటకతో కెసిఆర్ కాంగ్రెస్ తమ ప్రధాన శత్రువుగా గుర్తించారు. అయితే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో బిఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నా ఆశ్చర్యం లేదని కమలం పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. మరో ఐదారు నెలల్లో ఎన్నికలు రానున్న క్రమంలో ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయా అన్నది చూడాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

### ఏకాగ్రత

బాలయ్య ఊరగాయలు వ్యాపారం చేసేవాడు. అతనికి శర్వాణి కూతురు, సుజయ్ కొడుకు. శర్వాణి ఇంజనీరింగ్ చదువుతోంది. చదువులో ముందంజ లో ఉంటుంది. సుజయ్ చురుకైన పిల్లాడు. ప్రయివేట్ పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువు తున్నాడు. కాని చదువులో వెనుక బడి పోయాడు. సుజయ్ చదువులో వెనుక పడడటంతో తండ్రి బాలయ్య మదన పడి పోయేవాడు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడుతో చాలా సార్లు

మాట్లాడాడు,సుజయ్ పై శ్రద్ధ చూపమని. ప్రతిరోజు క్రమం తప్పకుండా సుజయ్ పాఠశాలకువెళ్ళేవాడు.


అయినా ఎందుకో చదువు పై ఏకాగ్రత పెట్టేవాడు కాదు. కొన్నిరోజులు బాలు సుజయ్ మానసిక పరిస్థితిని గమనించి ఓ నిర్ణయానికి వచ్చాడు. తను చదివే ప్రయివేట్ పాఠశాల ఇరుకు గదుల్లో కిక్కిరిసి ఉండటం, ఆడుకోడానికి విశాలమైన ఆటస్థలం లేకపోవడం,

పాఠశాల పనిగంటలు మొత్తం చదువు పేరుతో మానసికంగా యంత్రంలా తయారై శారీరక వ్యాయామం లేకపోవడం అని గ్రహించి. ప్రభుత్వ పాఠశాలల్లో సుజయ్ ని చేర్పించాడు.

అక్కడ విశాలమైన తరగతి గదులు, ఆడుకోవడానికి ఆటస్థలం ,వ్యక్తిగత శ్రద్ధ చూపే ఉపాధ్యాయులు ఉన్నారు. ఆరు నెలల్లో సుజయ్ లో మార్పు వచ్చింది. పాటలతో చదువుతూ ఉల్లాసంగా తన చదువును కొనసాగించి మంచి మార్కులు తెచ్చుకోవడం ప్రారంభించాడు. పదవ తరగతిలో పాఠశాలకు ప్రథమ స్థాయిలో నిలిచి,ఆటల పోటీల్లో అనేక పతకాలు సాధించాడు. పిల్లలని నిత్యం చదువు పేరుతో బంధించి మానసిక ఉల్లాసాన్ని సృజనాత్మకతను ఇవ్వకపోతే దేనిపైనా ఏకాగ్రత ను ఉంచలేరని బాలయ్య

గ్రహించాడు. సుజయ్ చదువుపై ఏకాగ్రత పెట్టి గాడిలో పడినందుకు తండ్రి బాలయ్య సంతోషించాడు.

– కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239



## ఓ కాకి నీతి కథ...!!

ఒక స్వామీజీ అడవిలో విశ్రాంతి తీసుకోవడానికి ఒక చెట్టు కింద కూర్చున్నాడు. ఆ చెట్టు మీద కాకి కూర్చుని బాగా ఏడుస్తుంది. అప్పుడు స్వామీజీ ఎందుకలా ఏడుస్తున్నావు అని అడిగాడు. అప్పుడు ఆ కాకి ఏడవక ఇంకేమి చేయమంటావు స్వామీజీ. నేనెవరింటికైనా వెళ్ళినప్పుడు నల్లగా ఉన్నానని అందరూ వెళ్లగొడుతున్నారు, రాళ్లతో కొడుతున్నారు అని ఏడ్చుకుంటూ చెప్పింది కాకి. నువ్వు నల్లగా ఉన్నావని బాధపడుతున్నావా, సరే నీకు ఎలాంటి రంగు కావాలో కోరుకో నిన్ను అలా మార్చేస్తాను,

అప్పుడు ఆ కాకి స్వామీజీ! నేను హంసలాగా బ్రతకాలనుకుం టున్నాను. సరే నిన్ను హంసలాగా మార్చేస్తాను గాని, ఒక షరత్. ఒకసారి వెళ్లి హంసను కలిసి రా అని చెప్పాడు స్వామీజీ, కాకి హంస దగ్గరకు వెళ్లి హంస గారు! ఏమి అందమండి మీది, చూడడానికి ఎంత బాగున్నారో, ఈ లోకంలో నీ కన్నా మించిన తేజస్సు, రంగు ఇంకొకరికి లేవు అని పొగిడింది. ఓ కాకి మిత్రమా! నువ్వు అనుకున్నవన్నీ నిజమే, ఎందుకంటే నువ్వు నా పైనున్న రంగుని, రూపాన్ని చూసావే కానీ నా మనసులో ఉన్న భయాన్ని చూడలేదు అని పలికింది హంస. అదేంటి నీకెందుకు భయం అందరూ నిన్ను ఇష్టపడతారు గా అన్నది కాకి. అవును మిత్రమా! జనాలు ఫోటోలు దిగడానికి వస్తున్నారో , వేటగాడు రూపంలో వస్తున్నారో తెలియక ప్రతిక్షణం బిక్కుబిక్కుమని బ్రతుకుతున్నాను అని చెప్పింది హంస. కాకి మరి నువ్వు నేను కాకుండా ఎవరు బాగుంటారు ఈ లోకంలో ...!!!

ఈ లోకంలో రామచిలుక బాగుంటుంది. దానిని ఇంట్లో పెట్టుకుని మంచి ఆహారం పెట్టి పెంచుతారు మనుషులంతా. అప్పుడు కాకి సరే మనం స్వామీజీ దగ్గరకు వెళ్లి రామచిలుక లాగా మార్చుకుందాం రా! ఆ రెండు స్వామీజీ దగ్గరకు వెళ్లి మమ్మల్ని రామచిలుకగా మార్చేయండి. సరే, నాది ఒక షరత్ మీరిద్దరూ రామచిలుకను కలిసి రండి అని చెప్పాడు స్వామీజీ. అప్పుడు ఆ రెండు సరే అని రామచిలుక దగ్గరకు వెళ్లారు కాకి హంస చెట్టు అంతా వెతికాయి కానీ చిలుక ఎక్కడ కనబడలేదు. వెళ్ళిపోదాం అనుకునేసరికి రామచిలుక గొంతు వినిపించింది, అప్పుడు ఆ రెండు చిలుకను చూసి చిలుక మిత్రమా! నీ రంగు నీ ఆకారం చాలా అందంగా ఉంది, నీలాంటి అందం ఇంకొకరికి ఉండదు అందుకే నిన్ను మనుషులంతా తమ ఇళ్లల్లో పెంచుకుంటున్నారు. నీ అంత అదృష్టం ఇంకెవరికి ఉండదు అని కాకి హంస పొగిడాయి. మిత్రులారా! నా కష్టం నీకేమి తెలుసు నన్ను మనుషులంతా పంజరంలో బందీ చేస్తారు. నాకు స్వేచ్ఛ లేదు ఇంకా నా రంగు అంటారా చెట్లు రంగు నాది ఒకటే రంగు నన్ను ఎవరూ గుర్తుపట్టలేరు, మీరు కూడా నన్ను ఎంతసేపు వెతికారు కదా అని బాధపడుతూ చెప్పింది రామచిలుక.

మనందరి కంటే నెమలి చాలా అందమైనది. నాట్యం బాగా చేస్తుంది. నెమలి జాతీయ పక్షి. జనులంతా నెమలిని ఎంతగానో పొగుడుతారు. అని చెప్పింది రామచిలుక. అది విన్న కాకి హంస చిలుక మిత్రమా! మనం స్వామీజీ దగ్గరకు వెళ్లి నెమలి వలే మారిపోదాము. అనుకుని స్వామీజీ దగ్గరకు వెళ్లాయి. స్వామీజీ! మా అందరి కంటే గొప్ప పక్షి నెమలి. చాలా అందమైన పక్షి, మమ్మల్ని నెమలి పక్షి లాగా మార్చండి అని ప్రాదేయపడతాయి స్వామీజీ దగ్గర. అప్పుడు స్వామీజీ సరే పక్షుల్లారా! మీకు ఒక షరతు మీరంతా నెమలిని కలుసుకొని రండి అన్నారు స్వామీజీ, అన్ని పక్షులు నెమలి దగ్గరకు వెళ్లాయి, కాకి , హంస, రామచిలుక ఇలా అంటున్నాయి. నెమలి మిత్రమా! నీ సోయగం, నీ అందం, నీ నాట్యం దగ్గర మేమంతా బలాదూర్ అని పొగడ్తలతో ముంచేసాయి. అప్పుడు నెమలి మిత్రులారా! నా బాధలు నాకు ఉన్నాయి.

జనాలంతా నాట్యాన్ని, అందాన్ని చూడడానికి వస్తారు అందులో వేటగాడు ఎవరో తెలియక నేను కూడా బిక్కుబిక్కుమని బ్రతుకుతున్నాను అని విన్నపిస్తుంది. అప్పుడు కాకి, నెమలి మిత్రమా! మరి నీకంటే అదృష్టం కలవారు ఈ లోకంలో ఎవరున్నారు అని అంటుంది. అప్పుడు నెమలి ఆ అదృష్టవంతురాలు నీవే కాకి మిత్రమా, ఎందుకంటే నిన్ను ఎవరు బంధించరు, వేటాడరు, నువ్వు ని ఆహారం ఎంతైనా స్వేచ్ఛగా తెచ్చుకుని తినగలవు నీకు ఈ లోకంలో తిరుగేలేదు. అప్పుడు కాకి తన తప్పును తెలుసుకొని వేరే వాళ్ళతో పోల్చుకోకూడదు, ఈ పక్షులన్నీ రంగులలో, ఆకారాలలో గొప్పగా ఉన్నా చాలా భయంతో బ్రతుకుతున్నాయి. నిజమే నేనే వీలందరి కంటే అదృష్టవంతుడును అనుకుంది కాకి.

వెంటనే స్వామీజీ దగ్గరకు వెళ్లి స్వామీజీ! నన్ను నాలాగే ఉండని అని ప్రార్థించింది. నన్ను క్షమించండి స్వామీజీ, ఇతరులతో పోల్చు కోవడం చాలా తప్పు అని తెలుసుకున్నాను. భగవంతుడు మనకు ఇచ్చిన వరం ఏమిటంటే మన బ్రతుకు మనం నీతిగా బ్రతకాలి. ఇత రులకు సహాయపడాలి అంతేగాని, ఇతరులతో ఎప్పుడు మనం పోల్చుకోకూడదు.

– బల్ల కృష్ణవేణి
పలాస, శ్రీకాకుళం జిల్లా

## వరిరైతుకు కలసిరాని కాలం

వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌బీకేలో ధాన్యం కోనుగోళ్లకు ఏర్పాట్లు చేసినా శాంపిల్స్ స్థాయిలోనే ఉన్నాయి. ఆర్‌బీకేల్లో నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. అయితే 17 శాతం లోపే తేమ ఉండాలని మార్కెటంగ్ శాఖ షరతులు విధిస్తున్నది. దీనికి తోడు ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు, కాటా కూలి కలిపితే బస్తాకు వందకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఆర్‌బీకేలలో షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

### పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలు

**హైదరాబాద్,జూన్10(ప్రజా మంటలు):** తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం జరుగనున్నది. పరీక్ష కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు చేసింది. ఉదయం 10.30 నుంచి ఒంటిగంట వరకు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జరుగనుండగా.. అభ్యర్థులకు టీఎస్‌పీఎస్సీ కీలక సూచనలు చేసింది. అభ్యర్థులు వాచీలు, హ్యాండ్‌బ్యాగ్స్, పర్సులు తీసుకువచ్చేందుకు అనుమతి లేదని తెలిపింది. అభ్యర్థులు చెప్పులే వేసుకోవాలని, షూ వేసుకోవదని చెప్పింది. వెబ్‌సైట్‌లోని నమూనా ఓఎంఆర్ షీట్‌లో బబ్లింగ్ ప్రాక్టీస్ చేయాలని కోరింది. పరీక్షలో బ్లాక్ లేదా బ్లూ బాల్‌పాయింట్ పెన్ను మాత్రమే వాడాలని చెప్పింది. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాశ్వతంగా డిబార్ చేస్తామని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. గ్రూప్-1 ప్రిలిమ్స్ 33 జిల్లా కేంద్రాల్లోని 994 కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయి. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గతేడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అక్టోబర్ 16న పరీక్ష నిర్వహించగా.. ఇటీవల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగులోకి రావడంతో గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. మళ్లీ ఇటీవల జూన్ 11న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. అయితే, పరీక్ష 3,80,032 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారందరినీ మళ్లీ పరీక్షకు అనుమతించనున్నారు.

## కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ చిరకాల వాంఛ

### కళాశాల నిర్మాణాలు పరిశీలించిన మంత్రి గంగుల

**కరీంనగర్,జూన్10(ప్రజా మంటలు):**



ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటు కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ అని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సైతం వైద్య విద్యను అభ్యసించేందుకు సీఎం కేసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. రెండు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నచోట ప్రభుత్వ మెడికల్ కాలేజీ రావడం అరుదైన విషయమని, సీఎం కేసీఆర్ చొరవతో కరీంనగర్‌లో సాధ్యపడిందని అన్నారు. కరీంనగర్ లో ఇప్పటికే రెండు ప్రైవేటు మెడికల్ కాలేజీలో ఉన్నాయని వివరించారు.ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాకు కూడా ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చిందన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకతో హైదరాబాద్, వరంగల్ తర్వాత కరీంనగర్ మెడికల్ హబ్ గా మారనుందని తెలిపారు. దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లాకు సంబంధించిన మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వడంలో ఆలస్యం చేసిందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. నూతన భవనంలో ఆగస్టు 8 నుంచి క్లాసులు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలోనే క్లాసులు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## పిట్లం మండలంలో మోస్తారు వర్షం

**నిజామాబాద్,జూన్10(ప్రజా మంటలు):** పిట్లం మండలంలో శనివారం ఓ మోస్తారు వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడి చిరు జల్లులతో మొదలై ఓ మోస్తారు వర్షం కురియడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని భారీ వర్షాలు కురిస్తే వానాకాలం పంటల పనుల్లో నిమగ్నమవుతామన్నారు. ఇప్పటికే దుక్కులు దున్నడంతో పాటు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సిద్దంగా ఉంచామన్నారు. ఓ మోస్తారు వర్షం కురియడంతో వాతావరణం చల్లబడ్డట్లయింది.

## డివైడర్‌ను ఢీకొని బోల్తా పడ్డ లారీ

### ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**నల్లగొండ,జూన్10(ప్రజా మంటలు):** నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ.. గోపలాయపల్లి వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానుకు తరలించారు. లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో లారీని క్రేన్ సహాయంతో తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఖమ్మంలో హోంమంత్రి మహ్మూద్‌కు ఘనంగా స్వాగతం

**ఖమ్మం,జూన్10(ప్రజా మంటలు):** వివిధ కార్యక్రమల్లో పాల్గొనేందుకు ఖమ్మం పట్టణానికి వచ్చిన హోం మంత్రి మహ్మూద్ అలీకి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు మంత్రికి స్వాగతం పలికారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి రాష్ట్ర హోం మంత్రి మైమూద్ అలీ ఖమ్మం విచ్చేసారు. గెస్ట్ హౌస్ నందు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్సీ తాతా మధు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## పాలనా సౌలభ్యం కోసమే వికేంద్రీకరణ

### - హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**సిద్దిపేట,జూన్10(ప్రజా మంటలు):**



దేశంలోనే ఆదర్శనీయంగా తెలంగాణ సాగుతోందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం,పాలన సేవలు సులభతరం చేయడానికి జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని సతీష్ కుమార్ అన్నారు. శనివారం అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిపి మాలోతు లక్ష్మి బీలు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించడానికి పాలన పారదర్శకంగా ఉండడానికి సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిపాలన సంస్కరణలు తెలంగాణలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో సత్వర అభివృద్ధికి గొప్ప చోదక శక్తిగా పనిచేశారని కొనియాడారు. 32 గ్రామాలతో అక్కన్నపేటను నూతన మండలంగా ఏర్పాటు చేసుకొని అన్నిరంగాల్లో సంక్షేమ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిపాలన సౌలభ్యం ప్రజా ప్రయోజనాల కోసం తండాలను సైతం గ్రామపంచాయతీలుగా చేసి ప్రత్యేక నిధులను మంజూరుతో అభివృద్ధి చేస్తున్నామని ప్రతి గ్రామానికి, తండాలకు మిషన్ భగీరథ నీరు, మిషన్ కాకతీయ పనులు, రోడ్డు నిర్మాణాలు, పోలీస్ స్టేషన్ భవనం ఏర్పాటు చేసుకున్నామన్నారు. రైతుల సౌలభ్యం కోసం అక్కన్నపేట మండలానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ అనుబంధంతో మార్కెట్ 9.20 ఎకరాలతో సబ్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ భవనం కోసం ఐదు ఎకరాలు కూడా కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంపిటిసి పెసరు సాంబరాజు, సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ఎంపిడిఓ సత్యపాల్ రెడ్డిలతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరు కోసం కాంగ్రెస్‌లో పాదయాత్రలు

### డిండిలో సాగునీటి అద్భుతం చూడలేని భట్టి

### కేవలం స్వార్థ రాజకీయాలే వారి లక్ష్యం: గుత్తా

**నల్లగొండ,జూన్10 (ప్రజా మంటలు):** విపక్ష నాయకులు చేస్తున్న పాదయాత్రలు ఆధిపత్య పోరు కోసం తప్ప ప్రజల కోసం కాదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ పాదయాత్రలు చేసి అలసిపోయారని విమర్శించారు. భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న డిండి ప్రాంతంలోనే రెండు పంటలకు నీరు ఇచ్చింది కనపడడం లేదా అని నిలదీశారు. నల్లగొండలోని తన నివాసంలో మండలి చైర్మన్ గు సుకేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఎన్నో సాంకేతిక సమస్యలతో నాలుగేళ్లుగా శ్రీశైలం నీటితో నిండుతున్నదని చెప్పారు. టన్నెల్ మరమ్మతులకు గుర్తైతే ఆరు నెలలు ఆగాల్సి



వస్తున్నదని, సొరంగం తవ్వకం పనులు ఇంకా 9 కిలోమీటర్లు మిగిలి డిండి ఎత్తిపోతల పథకాల్లోని ప్రాజెక్టులు పూర్తి కావస్తున్నాయని, ప్రభుత్వం ఇప్పటికే రూ.2 వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కాలువలు తవ్వి వదిలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు తెచ్చిందని చెప్పారు. ఏఎమ్మార్పీ పూర్తిచేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. హైదరాబాద్‌లో మీ ఇంటికి కూడా నీళ్లు వచ్చాయనేది మర్చిపోవద్దని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజశేఖర్ రెడ్డి వ్లలె పంచ, దోతి కట్టడం తప్ప.. భట్టి విక్రమార్కకు మధిర నియోజకవర్గం తప్ప ఏదీ తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో జిల్లాలో జరిగిన అభివృద్ధి తాము చేసిన ప్రగతికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థులు ఎవరో తెలియదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కలలు కన్నా ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.

# స్వరాష్ట్రం అభివృద్ధిలో ఉద్యోగులు కీలక భూమిక

### అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన ఘనత తెలంగాణదే

### కెసిఆర్ సంకల్పం వల్లనే విజయాలు సాధించాం

### భువనగిరి కలెక్టరేట్ కార్యాక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి

**యాదాద్రి,జూన్10(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత స్వరాష్ట్రం అభివృద్ధిలో అధికారుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇందులో అధికారులు, అన్నిరంగాల ఉద్యోగులు తమవంతు కృషి చేశారని అన్నారు. శనివారం యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సుపరిపాలనా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు, అధికారులు కలిసి సాధించిన ఫలితాలను ఉత్సవాలుగా నెమరువేసుకోవడం, కలిసి సంబురాలు చేసుకోవడం ఎక్కడా ఉండదని, ఒక్క తెలంగాణలోనే సాధ్యమైందని ఆయన చెప్పారు. నూతన జిల్లాల ఏర్పాటులో ఎక్కువగా లాభపడింది యాదాద్రి భువనగిరి జిల్లా అని వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూనే ప్రస్తుతం కల్యాణలక్ష్మి,



షాదీముబారక్, కేసీఆర్ కిట్స్, గర్భిణులకు ఆర్థిక సహాయం తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్న కేసీఆర్ ను తలచుకుని సంబరపడుతున్నారని అన్నారు

46 లక్షల మందికి వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. దివ్యాంగులకు మరో వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి వారికి మనో ధైర్యం కల్పించారని అన్నారు. పరిశ్రమల దినోత్సవం రోజున మంత్రి కేటీఆర్ జిల్లాకు వచ్చి 51 పరిశ్రమలను ప్రారంభించారని తెలిపారు. ఏ రంగం చూసినా మన రాష్ట్రమే ముందుందని, అవార్డులు ఇస్తే దేశంలో ప్రతి సంవత్సరం రాష్ట్రమే 80 శాతం అవార్డులు దక్కించుకొంటుందని వివరించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు ప్రధాని నరేంద్ర మోదీ సొంతరాష్ట్రం గుజరాత్‌లో కూడా లేవని మంత్రి అన్నారు. కేసీఆర్ పరిపాలన అర్థం కావాలంటే ప్రక్క రాష్ట్రాలకు వెళ్లి చూడాలని అన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఒక్క పూట అన్నం మాత్రమే తింటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో గత తొమ్మిదేళ్లుగా ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. సంపద పెంచు పేద ప్రజలకు పంచు అనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన సుపరిపాలన ద్వారా సాధ్యమవుతున్నదని చెప్పారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్, జిల్లా కలెక్టరు పమేలా సత్పతి మాట్లాడారు. మీసేవ ద్వారా సుపరిపాలన సేవలు అందించిన మీ సేవ నిర్వాహకులకు మంత్రి జగదీష్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందచేశారు. ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, టీస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిక్కునాయక్, మున్సిపల్ చైర్మన్లు ఆంజనేయులు, వెన్ రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు సిద్ధమేనా?

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి.... మంత్రి కొప్పుల ఈశ్వర్ సవాల్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి జూన్ 10 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయగల బహుళార్థ సాధక కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గళమెత్తుతున్న విషయంలో జగిత్యాలలో బహిరంగ చర్చకు జీవన్ రెడ్డి సిద్ధమేనా? అని రాష్ట్ర సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్ సవాల్ విసిరారు. ధర్మపురి క్షేత్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... ఇటీవల కాలంలో సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై, కాళేశ్వరం ప్రాజెక్టు, సాగు నీటిపారుదల రంగంపై, వ్యవసాయ విధానంపై తరచూ మాట్లాడుతున్నారని, అనుభవజ్ఞునిగా సీనియర్ నాయకుడిగా జీవన్ రెడ్డికి తాము ఉచిత గౌరవం ఇస్తున్నామని, ఇలా అబద్ధపు ప్రచారాలతో రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుతోవ పట్టించ చూస్తే ఇక ఊరుకోమని స్పష్టం చేశారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుమ్మడి హట్టి వద్ద ప్రారంభించి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించేందుకు నిర్ణయించారని, అయితే ఆ ప్రాజెక్టుకు మహారాష్ట్ర సర్కారు అనుమతులు, అలాగే పర్యావరణ అనుమతులు లభించలేదని అయినా ప్రజాధనం దుర్వినియోగపరుస్తూ పనులు ప్రారంభించారని ఆరోపించారు. మహారాష్ట్రలో ఆంధ్రప్రదేశ్లో నాడు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత అనుకున్న రీతిలో లేదని అనుమతులు లభించలేదని, ఒప్పందాలు కుదరలేదని గుర్తు



చేశారు. నీటి లభ్యత లేని విషయాన్ని కేంద్ర జల వనరుల సంఘం తేల్చి చెప్పిందని అన్నారు. అయినా తామ అధికారులకు వస్తే తుమ్మిడి హట్టి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపడతామని జీవన్ రెడ్డి చెప్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఇక కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని అనుమతులతో ఒప్పందాలతో పూర్తి చేసిన ఘనత కేసీఆర్ సర్కారుదే అన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సామర్థ్యం 112 టీఎంసీలు కాగా ఇసుక మేటల్ల కారణంగా 90 టీఎంసీలకు పడిపోయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం రివర్స్ పంపిన ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునర్జీవనం కలుగుతున్నదన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ కోతలు సాగునీరు అందక పంటలు పండగ రైతులు ఆత్మహత్యలకు పాల్పడగా ... నేడు తమ ప్రభుత్వ పాలనలో కోట్లాది టన్నుల ధాన్యం పండి కొనుగోలు చేయడంలో ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగే పరిస్థితులు నెలకొనడాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో కోటి మంది ప్రజలు చెరువుల పండగలు పాల్గొన్న విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ, స్తంభంపెల్లి వద్ద ఈతనల్ ఫ్యాక్టరీ లాంటి అంశాలు రాజకీయ కోణంలో లేవనెత్తుతున్న అంశాలని వాస్తవానికి కాంగ్రెస్ నాయకులు చెప్పేవన్నీ అసత్యాలని స్పష్టం చేశారు. సీనియర్ అనుభవజ్ఞుడైన నాయకుడు జీవన్ రెడ్డి ఇకనైనా అబద్దాల ఆరోపణలు మానుకోవాలని తాము కోరుతున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. సమావేశంలో కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ధర్మపురి ఎంపీపీ చిట్టిబాబు జెపిటిసి బత్తిని అరుణ మార్కెట్ చైర్మన్ రాజేష్ కుమార్ మునిసిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ వైస్ చైర్మన్ రామయ్య మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పేరుతో పచ్చబొట్టు : అభిమానం చాటుకున్న మంత్రి సత్యవతి

**హైదరాబాద్,జూన్10(ప్రజా మంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తనకున్న అభిమానాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చాటుకున్నారు. తన చేతిపై కేసీఆర్ పేరును పచ్చబొట్టు వేయించుకున్నారు సత్యవతి రాథోడ్. గిరిజన యోధుడు కొమురం భీం సహచరుని వారసులతో మంత్రి సత్యవతి పచ్చబొట్టు వేయించుకున్నారు. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బంజారహిల్స్, రోడ్ నెం10 లోని బంజారా భవన్‌లో నిర్వహించిన గిరిజన సంస్కృతి ఉత్సవాల్లో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆదివాసీ, బంజారాలు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆదివాసీ బంజారాలు సిద్ధం చేసిన వివిధ రకాల ఉత్పత్తులు, ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు.అక్కడ పచ్చబొట్టు స్టాల్ కనిపించడంతో మంత్రి సత్యవతి రాథోడ్ తన చేతిపై ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును పచ్చబొట్టు వేయాలని కోరారు. నిర్వహకులు పచ్చబొట్టు నొప్పితో కూడినది అని చెప్పినా, మంత్రి కేసీఆర్ పేరును వేయాలని కోరారు. కేసీఆర్ పేరు పచ్చబొట్టుగా వేయించుకున్నారు సత్యవతి. కొమురం భీం సహచరుడు వెడ్మ రాము కోడలు రాంబాయి మంత్రికి పచ్చబొట్టు వేశారు. దీంతో ఆమెను అభినందించి, నగదు బహుమానం అందించారు. అంతరించి పోతున్న గిరిజన సంస్కృతులను ప్రోత్సాహించాలని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేశారని







మంత్రి స్పష్టం చేశారు.

సత్యవతి రాథోడ్ తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కానీ గత ఎన్నికల్లో ఆమెకు టిక్కెట్ కేటాయించలేకపోయారు. అందుకే ఆమె పోటీ చేయలేకపోయారు. కానీ తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన కేసీఆర్.. మంత్రి పదవి కూడా ఇచ్చారు. ఎమ్మెల్యే కాకుండానే మంత్రి అయిన సత్యవతిరాథోడ్.. ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎనలేని అభిమానం చూపిస్తూంటారు. ఇప్పుడు పచ్చబొట్టు ద్వారా మరోసారి తన అభిమానాన్ని, విధేయతను ప్రదర్శించారు.

# గడపగడపకు సంక్షేమ పథకాలు

### సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### కలెక్టరేట్ సుపరిపాలన దినోత్సవంలో గంప గోవర్ధన్

**కామారెడ్డి,జూన్10(ప్రజా మంటలు):** స్వరాష్ట్రంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దీంతో ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లి విరుస్తుందని ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సుపరిపాలన సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ నూతనంగా కామారెడ్డి జిల్లాను ఏర్పాటు చేయడం వల్ల పాలన ప్రజల వద్దకు చేరువైందని తెలిపారు. దీంతో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో ఎన్నో మార్పులు వచ్చాయని వెల్లడించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకమందని ఇల్లు లేదని, లబ్ధిదారుడు లేని కుటుంబం లేదని పేర్కొన్నారు. జిల్లా ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి రాష్ట్రంలో అన్ని రంగాల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచే విధంగా చూడాలని కోరారు. ప్రభుత్వం అన్ని కులాలకు, మతాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శోభ,కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. జిల్లాలో కార్పొరేట్ పాఠశాలల తరహాలో బీబీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయం, భవానిపేట గ్రామపంచాయతీ భవనం నిర్మించారని తెలిపారు. నూతన రాష్ట్రంలో 95శాతం స్థానికులకే ఉద్యోగాలు పొందే అవకాశం లభించిందని తెలిపారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా రెవెన్యూ కలెక్టర్ చంద్రమోహన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే

# పెంచిన దివ్యాంగుల పెన్షన్

**జనగామ జూన్ 10 (ప్రజామంటలు):** దివ్యాంగుల పింఛన్ ను వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు కేసిఆర్ ప్రకటించడం అంటే దివ్యాంగుల మీద ప్రేమతోటి ఇచ్చింది కాదని, మండుటెండలు లెక్కచేయకుండా, దీక్షలు, ధర్నాలు, కలెక్టరేట్ల ముందు ఆందోళనలతో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ద్వారా సాధించుకున్నదేనని, దివ్యాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ తో కొట్లాడుతున్న వికలాంగుల ఆత్మబంధువు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమని వి హెచ్ పి ఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో దివ్యాంగుల పెన్షన్ పెంచడానికి సంతోషిస్తూ అది ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పోరాటాల ద్వారా ప్రభుత్వాన్ని కదిలించి సాధించిన విజయమని హర్షిస్తు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం వి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నాగేష్ అధ్యక్షతన జరుగగా జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ అతిథిగా హాజరై మాట్లాడుతూ మంచిర్యాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన మంద కృష్ణ మాదిగ నడుపుతున్న ఉద్యమం వల్ల దివ్యాంగులకు (వికలాంగులకు) రూ.1000 పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వము పెంచిందని అన్నారు. అచేతన స్థితిలో ఉన్న వికలాంగ సమాజానికి ఒక అస్తిత్వాన్ని ఏర్పాటు చేసి కన్న తల్లిదండ్రులే పట్టించుకోలేని దీన స్థితిలో ఉన్న దివ్యాంగ సమాజానికి ఒక దిక్సూచిగా మారిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు.



కేసీఆర్ ప్రభుత్వం పెంచిన ఈ పెన్షన్ ను స్వాగతిస్తున్నామని కానీ 4 వేల పెన్షన్ సరిపోయే పరిస్థితి లేదని, మిగతా రూ. 2 వేలు పెంచి రూ 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ఇంఛార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగలి నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సోమరాజు, బిచ్చల వంశీ, లింగాల రవి, మండల ఉపాధ్యక్షులు ఇరుగు కృష్ణమూర్తి, సిద్దారెడ్డి, కనకయ్య, జిల్లా నాయకులు గుర్రం శాంసన్ మాదిగ, సందేన రవీందర్ మాదిగ, జిల్లా కో కన్వీనర్లు బోట్ల మహేష్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలకు ఉచిత మెడికల్ కిట్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** సామాజిక భద్రత కోరుకునే ఉద్యోగి సామాజిక బాధ్యత నిర్వహించాలి అని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టిఎస్సిపిఎస్ ఈయు జగిత్యాల జిల్లా శాఖ మరియు MSBADI.com సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ చికిత్స కిట్స్ పంపిణీ కార్యక్రమం గౌరవ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎం సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా ఒక వెయ్యి ప్రభుత్వ పాఠశాలల్లో MSBADI.com ఆర్థిక సహకారంతో ఉచిత మెడికల్ కిట్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌బడి నిర్వాహకులు మాచర్ల నవీన్ మహేష్,మరియు టిఎస్సిపిఎస్‌ఈయు నాయకులు మ్యాన పవన్ కుమార్, గంగాధరి మహేష్, సర్వ సతీశ్, గొల్లపల్లి మహేష్ గౌడ్,బోగ శ్రీనివాస్, సిర్ర శ్రీనివాస్, శంకర్, సుధాకర్, రవి, పిఆర్టియు నాయకులు యళ్ళ అమర్నాథ్ రెడ్డి, బోయినపెల్లి ఆనందరావు, రాపర్తి నర్సయ్య, టిఆర్టిఎఫ్ నాయకులు తుంగూరి సురేష్, విజయనంద్, రవీందర్ ఎస్టియు నాయకులు బైరం హరికిరన్, మచ్చ శంకర్, టిపియుఎస్ నాయకులు ఓడ్నాల రాజశేఖర్, బిటిఎఫ్ నాయకులు శంకర్, వివిధ సంఘాల భాద్యులు పొన్నం రమేష్, తాటిపాముల రమేష్, కల్వకోట కార్తీక్, కుంబాల శ్రీనివాస్, ఎలిగేటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవం

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జగిత్యాలను జిల్లాగా చేసి ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించిన గొప్ప వ్యక్తి కేసీఆర్. జగిత్యాలను జిల్లాగా, జగిత్యాల రూరల్, బీర్ పూర్ లను నూతన మండలాలు ఏర్పాటు చేసి, రాయికల్ మున్సిపాలిటీగా చేసి, నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజల కలను సాకారం చేసిన వ్యక్తి కేసీఆర్. గతంలో ఏ ఒక్క నాయకుడు ప్రజలకు పరిపాలన సౌకర్యాలు కల్పించాలని ఆలోచన చేయలేదని పదవులు అనుభవించి పబ్బం గడిపారని ఎద్దేవా చేశారు. గతంలో జిల్లా స్థాయి అధికారులు కలవాలంటే కరీంనగర్ వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. గతంలో కాడ బిల్డింగు జగిత్యాలలో ఉండేదని నీటిపారుదల శాఖ సిఈ, ఎస్ఈ కార్యాలయలు ఇక్కడ ఉండేవని నేడు ఆ పరిస్థితి లేదని మళ్లీ ప్రారంభించుకోబోతున్నామని అన్నారు. నేడు పొలాల్లో పంట నీరు ఉంటే ప్రతిపక్ష నాయకుల్లో కంటనీరు ఉందని ముఖ్యమంత్రి ప్రజా ఉపయోగ కార్యక్రమాల వల్ల వారికి నిద్ర పట్టడం లేదని అన్నారు. నూతన మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేసి రెవెన్యూ విభాగం, పోలీస్ విభాగం, ఇతర విభాగాలను ఏర్పాటు చేసి మండల పట్టణాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ గారని అన్నారు. రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి 25 కోట్లు మంజూరు చేసి రాయికల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నూతన



మండలాల్లో నూతన భవనాలు నిర్మాణంలో కొంత ఆలస్యమైన పరిపాలన మాత్రం ఆలస్యం లేదని అన్నారు. బీర్పూర్ మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా మంజూరు అయిందని 108 అంబులెన్స్ కూడా మంజూరు అయిందని ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు అని అన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మంచి గౌరవం దక్కిందని అనేక పథకాలు రూపొందించి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా సంతోషదాయకమని అన్నారు. సుపరిపాలన సందర్భంగా రాష్ట్రంలో జరిగిన పరిపాలన విధానాన్ని ప్రజలకు తెలియజేయడానికి దశాబ్ది వేడుకల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రైతు కేంద్రంగా పరిపాలన సాగిస్తూ వ్యవసాయానికి పెద్దపీట వేశారని వ్యవసాయం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆలోచన చేశారని అన్నారు. గతంలో గ్రామాల నుండి వలసలు ఆత్మహత్యలు ఉండేవని నేడు పట్టణాల్లో నుండి ప్రజలు గ్రామాలకు తిరిగి వస్తున్నారని ఉపాధి అవకాశాలు మెరుగు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్ జిల్లా, మండల రైతు బంధు సమితి సభ్యులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో నవీన్, ఎంపిడివో రాజేశ్వరి, ఎంఈఓ గాయత్రి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



జనగామ కవి, గాయకుడు, రచయిత నక్క సురేష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణం లోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో 25 కిలోల బియ్యం, అరటి పండ్లు పంచి, వేయి రూపాయల ఆర్థిక సహాయం చేసి, వర్ధన్ ఆశ్రమంలో 25 కిలోల బియ్యం, అరటి పండ్లు పంచి, వేయి రూపాయలు ఆర్థిక సహాయం చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## రోడ్డు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ అధికారి కార్యాలయం

### ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా రోడ్డు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ ఆదికారి కార్యాలయాన్ని ప్రారంభించిన సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ



వసంత సురేష్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జెడ్పీటీసీలు జాదవ్ అశ్విని, అరుణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్ రావు, కౌన్సిలర్ వొద్ది శ్రీలత, అవారి శివ కేసరి బాబు, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఆర్ & బి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో సుపరిపాలన దినోత్సవం

**జనగామ జూన్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, డిసిపి,సీతారాం, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బల్దే సిద్ధి లింగం, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, జనగామ జిల్లా పుర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత పరిపాలన సౌలభ్యం సులభతరం అయిందని త్వరితగతిన్న ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని జిల్లాలో నూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం, ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుపరస్తుందన్నారు భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయం, సాగు, త్రాగు నీరు వైద్య ఆరోగ్య, ప్రతి శాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సులభంగా సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సుపరిపాలన మరింత వేగంగా ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన విధానము ద్వారా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సుపరిపాలన అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి ఆలోచన విధానం ద్వారా ప్రభుత్వ శాఖలు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అందులో భాగంగానే కేంద్రం నుండి అనేక జాతీయ స్థాయి అవార్డులు తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లాకు వచ్చాయని



అందులో ఉద్యోగులు కీలక పాత్ర వహించారని గుర్తుకు చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందుకు జనగామ జిల్లా కరువు జిల్లాగా విలయతాండవం చేసేదని త్రాగునీరుకు సాగు నీరుకు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పరిపాలనలో ప్రతి ఇంటికి త్రాగునీరు ప్రతి గుంటకు సాగునీరు అందించడం జరుగుతుందని, రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం లాభాల దిశగా పయనించిందని అత్యధికంగా వరి ధాన్యం పండించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తుందని గుర్తుకు చేశారు. తెలంగాణ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని ప్రతి పౌరునికి సంక్షేమ ఫలాలు అందే విధంగా పనిచేయాలని సమస్య ఎక్కడ ఉందో గుర్తించి ఎవరి స్థాయిలో వారు సమస్యను పరిష్కరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య జిల్లా యంత్రాంగము వారి ద్వారా పనిచేసిన శాఖల ప్రగతి నివేదికలు అందరికీ ఉపయోగపడే విధంగా ఉన్నాయని కలెక్టర్ గారికి యంత్రంగానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథుల, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, పేరిణి సంతోష్ బృందంచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ప్రతి శాఖ నుండి వారి ప్రగతి నివేదికలు సమర్పించి ఫ్లెక్సీలు ప్రదర్శించారు.

ఈ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ కులాలందరికీ ఆర్థిక సాయం అందచేయాలి

**సికింద్రాబాద్ జూన్ 10 (ప్రజామంటలు):** బీసీ చేతివృత్తుల వారికి రూ ఒక లక్ష పథకాన్ని కేవలం కొన్ని కులాలకే పరిమితం చేయడం అన్యాయమని ఆలిండియా ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు అన్నారు. బీసీల్లోని కేవలం 15 కులాలకే ఆర్థిక సాయం పథకాన్ని వర్తింపచేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగదని అన్నారు. ఇలా సంక్షేమ పథకంలో పక్షపాతం చూపుతూ.. బీసీల్లో విభజించు పాలించు అనే సూత్రాన్ని పాటిస్తున్న సీఎం కేసీఆర్ కు వచ్చే ఎన్నికల్లో బీసీలందరు కలసి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందన్నారు. బీసీల్లో చాలా కులాలు ఉన్నాయని, పద్మశాలీలు, మున్నూరు కాపులు,



యాదవులు, గౌడ్స్, భవసార్ క్షత్రియ ఇలా ఎన్నో కులాల వారు ఉండగా, అందరికి ఆర్థిక సాయం ఇవ్వకపోవడం సరికాదని, వెంటనే ముఖ్యమంత్రి తన పొరబాటును సరిదిద్దుకొని, బీసీ గ్రూప్ లోని అన్ని కులాలకు ఆర్థిక సాయం ఇవ్వాలని పొట్లకాయల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

మీడియా ప్రకటనల కోసం రూ 300 కోట్లు ఖర్చు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆర్థిక సాయం కోసం కేవలం రూ 200 కోట్లు మాత్రమే కేటాయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.



## ఎమ్మెల్యే డా.సంజయ్‌కు జిల్లా దివ్యాంగుల ధన్యవాదములు

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ లో జగిత్యాల జిల్లా దివ్యాంగుల ముఖ్య నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి దివ్యాంగులకు 4016/- పెన్షన్ అందజేస్తామని ప్రకటించగా ఎమ్మెల్యే కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు 3 వేల పెన్షన్ ఇస్తున్నాం. అదనంగా మరొక వెయ్యి ముఖ్యమంత్రి పెంచడం చాలా సంతోషకరం. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ లు ఇవ్వటం లేదు. దివ్యంగులకు అండగా ముఖ్యమంత్రి. దివ్యంగులను సకలాంగులు పెండ్లి చేసుకుంటే కళ్యాణలక్ష్మితో పాటు అదనంగా లక్ష అందజేస్తున్నాము అని అన్నారు. కవితక్క సహకారం, మంత్రి ఈశ్వర్ సహకారంతో దివ్యాంగులకు త్రీ వీలర్ స్కూటీ లు, మోటరైజ్డ్ ట్రై సైకిల్, ఇతర పరికరాలు అందజేయటం జరిగింది. దివ్యాంగులకి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆసరా నీ తోడుగా చేసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, దాసరి శ్రీనివాస్, అజ్హర్ ఖాన్, ప్రవీణ్, రాజేష్కు మార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

## వెల్ బేబీ కార్యక్రమాలు

**ఆరోగ్యవంతమైన పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్ల పంపిణీ**

**కొడిమ్యాల జూన్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు సెక్టార్ పరిధిలోనీ పలు అంగన్వాడీ కేంద్రాల్లో వెల్ బేబీ కార్యక్రమాలను ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి



ఆరోగ్యవంతమైన శిశువులకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. సుధారాణి రామకృష్ణాపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్లు ఎలగుర్తి వినోద, దువ్వంతుల విజయ, ఎఎన్ఎమ్ లు రబియా సుల్తానా, సంయుక్త, ఆశా వర్కర్ లక్ష్మి, పూడూర్ గ్రామంలో అంగన్వాడి టీచర్లు సురేఖ, వసంత, పద్మ, స్నేహలత, అప్పారావుపేట గ్రామంలో అంగన్వాడీ టీచర్ పద్మ, నమిలికొండ గ్రామంలో అంగన్వాడి టీచర్లు కల్పన, అరుంధతి, సుమలత, వసంత, ఆశా కార్యకర్తలు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## టి.బి.ని నిర్లక్ష్యం చేయొద్దు

**- టి.బి. సూపర్ వైజర్ జయప్రకాష్**

**రాజోలి జూన్ 10 (ప్రజామంటలు):** మండల పరిధిలోని అశోక్ నగర్ గ్రామంలో టిబి సర్వేలు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారి వివరాలు అడిగితెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ మాట్లాడుతూ దగ్గు, జ్వరము, ఆయాసం,



బరువు తగ్గడం, గళ్ళ పడటం ఇలాంటి లక్షణాలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆయన అన్నారు. టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని అన్నారు. టిబి మందులు 6నెలల వరకు వాడితే పూర్తిగా తగ్గుతుందని ఆయన అన్నారు. టిబి మందులను రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన మాట్లాడుతూ తెలిపారు. పొగత్రాగడం, మత్తు పదార్థాలు సేవిస్తున్న వారూ వాటిని విడచి పెట్టాలని ఆయన అన్నారు. టిబి మందులతో పాటు పౌష్ఠిక ఆహారం తీసుకోవాలని అప్పుడే వారు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, జిల్లా టిబి కో ఆర్డినేటర్ సాదిక్, గురుబసయ్య, ఆశా కార్యకర్త నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి సాయం

**తరిగొప్పుల జూన్ 10 (ప్రజామంటలు):** మండల కేంద్రానికి చెందిన కవి జంగా వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి శనివారం రెయిన్బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్యర్యంలో 50 కిలోల బియ్యంతో పాటు 5 లీటర్ల వంట సామాగ్రి కుటుంబ సభ్యులకు అందజేశారు. సామాజిక బాధ్యత ఉన్న సోదర మిత్రున్ని చిన్న



వయసులోనే కోల్పోవడం చాలా బాధాకరం అని యూత్ సభ్యులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భోగం అనూప్ వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్నగోని రవీందర్, సభ్యులు రాజేందర్, అక్తర్ పాల్గొన్నారు.

# బీసీబందును వెంటనే ప్రకటించాలి

**సీఎంకు ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం**

**జనగామ జూన్ 10 (ప్రజామంటలు):** బీసీ కులాలకు బీసీ బందు ప్రకటించకుండా, బిసి లను సైడ్ ట్రాక్ చేయడం కోసమే కులవృత్తులవారికి లక్ష రూపాయలంటూ బీసీ కులాలలో ఐక్యత దెబ్బతీయడాని కేసీఆర్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వెంటనే బిసిలకు బిసిబందు ప్రకటించాలని జనగామ ఎవల్యూషన్ వేదిక జిల్లా అధ్యక్షులు బిట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామ పట్టణంలోని వైష్ణవి గార్డెన్ లో జనగామ ఎవల్యూషన్ వేదిక, జనగామ జిల్లా కమిటీ సమావేశం ఎవల్యూషన్ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాముకుంట్ల చందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జనగామ ఎవల్యూషన్ వేదిక జిల్లా అధ్యక్షులు బిట్ల గణేష్ ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని బిసిలకు వెంటనే బిసిబందు ప్రకటించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కి ప్యాక్స్ ద్వారా వినతిపత్రం పంపారు. అనంతరం బిట్ల గణేష్ మాట్లాడుతూ.... రాష్ట్ర జనాభాలో 54 శాతం బిసీలుంటే కేవలం కొన్ని కులాలకే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పడం విడ్డూరం, బిసిబందును సైడ్ ట్రాక్ చేయడం కోసమే కులవృత్తులకు లక్ష రూపాయలు ప్రకటించడమంటే బిసిలను అవమానించడమేనని విమర్శించారు. రాష్ట్రంలో దళితబందు మాదిరిగా బిసిలకు బిసిబందు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడం జరిగిందని, ఈ సందర్భంగా రానున్న ఎన్నికలలోపు కెసిఆర్ బిసిలకు బిసిబందు ప్రకటిస్తారని బిసి కులాలు ఎంతో ఆశతో



ఎదురు చూస్తున్నారని, కానీ ప్రభుత్వం కులవృత్తుల పేరుతో లక్ష రూపాయలు లోన్లు అంటూ చాట్లో తౌడుపోసి అదేదో సామెత లాగ బిసిల ఐక్యత దెబ్బతీస్తూ వృత్తుల వారిగా విడదీసే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.

బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని అన్నారు. బిసిలు ఆర్థిక ప్రగతి సాధించాలంటే బిసిలకు బిసిబందును వెంటనే ప్రకటించాలని అలాగే రాజకీయాలలో అన్ని బిసి కులాలకు ప్రాతినిధ్యం లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేదంటే రానున్న రోజుల్లో బిసిబందు, రాజకీయ ప్రాతినిధ్యం ప్రకటించకుంటే బీసీలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట సురేందర్, నామాల రాజు, చిందాల వెంకటేష్, మచ్చ వరలక్ష్మి, నాచు అరుణ, పుట్ట పద్మ, కొయ్యడ దశరత, వల్లాల భాను, రావుల శ్రీనివాస్, కె. సంతోషి, ఆర్. రజిత, ఎండి. రజియా ఇట్టబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

# మన తెలంగాణ రాష్ట్ర పాలన దేశానికే ఆదర్శం

**జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**జగిత్యాల జూన్ 10 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో





నిర్వహించిన "తెలంగాణ సుపరిపాలన దినోత్సవం" లో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, మంద మకరంద్, డిసిఎంఎస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్ రావు మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్లు, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ.... పరిపాలన దినోత్సవం సందర్భంగా చిన్న రాష్ట్రాలే పరిపాలన సౌలభ్యానికి మైలురాయి అని చెప్పిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి, రాజ్యాంగం లోనే ఇలాంటి చిన్న రాష్ట్రాల అవతరణ కొరకు ఆర్టికల్ -3ని పొందుపరిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి దీన్ని అమలు పరిచి రుజువు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవలసిన గురుతర బాధ్యత మనపై ఉన్నది! పరిపాలన సంస్కరణలతో తెలంగాణను ప్రగతి పథంలో నిలిపిన సీఎం కేసీఆర్. కొట్లాడే తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు సృష్టించింది. గత పాలకుల పాలనలో 200 పెన్షన్లు 2000 రూపాయలు చేసిన ఘనత కేసీఆర్ ది. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి పరిపాలనను సౌలభ్యం చేసిన ఘనత కేసీఆర్ ది. మండలాలను పెంచి పరిపాలనను సౌలభ్యం చేసింది మన ప్రభుత్వం. పరిపాలన సౌలభ్యం కోసం నూతన కలెక్టరేట్ కార్యాలయలను, నూతన ఎస్పీ కార్యాలయాలను ఆధునిక అంగులతో నిర్మించిన ఘనత కేసీఆర్ ది. 2014 కంటే ముందు పరిపాలనను 2014 తర్వాత జరిగిన పరిపాలనను గమనించాలి. గత ప్రభుత్వాలు ఎందుకు ఇంత పరిపాలన చేయలేకపోయారో ప్రజలు గమనించాలి. తెలంగాణలో జరుగుతున్న పరిపాలనను ఎన్నో రాష్ట్రాలు ప్రశంసిస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమంతో పాటు సుపరిపాలనకు పెద్దపీట! ప్రజల వద్దకు పాలన అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామి! భవిష్యత్తు సవాళ్లకు సుపరిపాలన దీటైన జవాబు!

### 15 రోజుల్లో గౌరవెల్లి ప్రాజెక్టును

# సిఎం కెసిఆర్‌తో ప్రారంభిస్తాం

**ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ జూన్ 10 (ప్రజామంటలు):** పట్టణంలో సుపరిపాలనా దినోత్సవం కార్యక్రమానికి హాజరై నియోజకవర్గ అభివృధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.... ప్రభుత్వ పాలనా వ్యవస్థ గ్రామ స్థాయిలో పటిష్టంగా ఉంటే రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని, అద్భుతమైన అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనిస్తుందన్న ఆలోచన సీఎం కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం అని కొనియాడారు.

అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏసిపి ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్, డిఈ ఆఫీస్, ఏడీ ఎలక్ట్రికల్ ఆఫీస్, ఫైర్ స్టేషన్, ఆర్ అండ్ బి సబ్ డివిజన్ ఆఫీస్, నేషనల్ హైవే సబ్ డివిజన్ ఆఫీస్, వీటితో పాటు కొన్ని సెక్షన్ ఆఫీసులు సమీకృత ఇంటిగ్రెటెడ్ కార్యాలయాల నిర్మాణంతో వివిధ ప్రభుత్వ విభాగాలన్నిటిని ఒకే ఆవరణలోకి తీసుకురావడంతో ప్రజల సమయం వృధా కాకుండా సత్వరం వారి సమస్యల పరిష్కారమౌతున్నాయి. చాలా రోజుల నుంచి పెండింగ్లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసుకొని ఇంకో 15 రోజుల్లో గౌరవెల్లి ప్రాజెక్టును నీటితో నింపి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తాం అని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా 70,000 ఎకరాలకు సాగునీరు, తాగునీరు



మొత్తం 1,06,000 ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలియజేశారు. అదే విధంగా 54 తండాల ఎస్టి సోదరులను దృష్టి లో పెట్టుకొని హుస్నాబాద్ నియోజకవర్గ బంజారా భవన్ ను మూడు కోట్లతో బ్రహ్మండంగా నిర్మిస్తున్నాము అని తెలిపారు. పేద మైనారిటీ ప్రజల కోసం 1 కోటి రూపాయలతో ముస్లిం షాదీ ఖానా ప్రారంభిస్తామని తెలిపారు. మున్సిపల్ కాంప్లెక్స్ కూరగాయల మార్కెట్ ఏఎంసి ద్వారా రైతు బజార్ నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జెడ్పి వైస్ ఛైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి హుస్నాబాద్ ఎంపిపి లకవత్ మానస అక్కనపెట్ ఎంపిపి గుగులోతు లక్ష్మి, అక్కన్నపెట్ జెడ్పిటిసి భూక్యా మంగ, మార్కెట్ ఛైర్మెన్ ఎడబెల్లి శైలజ, మున్సిపల్ ఛైర్మెన్ ఆకుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో శాంతిభద్రతలు భేష్

**కొల్లూరులో అధునాతన పోలీస్ స్టేషన్**

**ప్రారంభించిన మంత్రి హరీష్ రావు**

**సంగారెడ్డి,జూన్10(ప్రజామంటలు):** పటాన్‌చెరు నియోజకవర్గం, మాదాపూర్ జోన్ మియాపూర్ డివిజన్ లోని కొల్లూరులో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని వైద్యారోగ్య, ఆర్థికశాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు, పటాన్చెరు శాసనసభ్యులుగూడెం మహిపాల్ రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్రలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశంలోనే అత్యుత్తమ పోలీసింగ్ సేవలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాంతి భద్రతలే ప్రధాన లక్ష్యంగా సీఎం కేసీఆర్ తెలంగాణ పోలీసులకు 2014 తరువాత అత్యాధునిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పోలీసు యంత్రాంగంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి ఆధునీకరించారన్నారు. ఆధునిక పోలీసు భవనాలు, వాహనాలు, కొత్త టెక్నాలజీ పరికరాలు సమకూర్చడంతో రాష్ట్రంలో నేరాలు పూర్తిగా తగ్గాయని, శాంతిభద్రతలు నెలకొన్నాయని అన్నారు. ఏ రాష్ట్రంలోనైతే శాంతిభద్రతలు బాగుంటాయో.. అక్కడ అత్యధికంగా పెట్టుబడులు వస్తాయని తద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ,ఉపాధి కల్పన జరుగుతుంద న్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థతో ప్రజలకు అందుబాటులో పోలిసింగ్ ఉందన్నారు. నేరాల నియంత్రణకు పోలీసింగ్ సేవలకు ఆధునికతను జోడించి ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఇప్పటివరకూ కొల్లూరు ప్రాంతం ఆర్ సిపురం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ఉందని.. కొల్లూరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 25వేల డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లోకి సుమారు రెండు లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో కొల్లూరు నూతన పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. కొల్లూర్ పోలీస్ స్టేషన్‌కి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ గా టి సంజీవ్ కుమార్ నియమితుల య్యారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డిసిపి శ్రీమతి శిల్పవల్లి, మాదాపూర్ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్చెరు ఎమ్మార్వో జయరాజ్, మియాపూర్ ఏసిపి నరసింహారావు, కొల్లూరు ఇన్ స్పెక్టర్ టి సంజీవ్ కుమార్, మియాపూర్ ఇన్ స్పెక్టర్ తిరుపతిరావు, చందానగర్ ఇన్ స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి, ఆర్ సి పురం ఇన్ స్పెక్టర్ ప్రతాప్, చందానగర్ డిఐ పాలవెల్లి, ఆర్ సి పురం డిఐ ప్రతాప్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తెల్లాపూర్ మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ బి రాములు గౌడ్,తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు చిట్టి ఉమేష్వర్, వి రామ్ సింగ్, కె మయూరి రాజు గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ జి జయలక్ష్మి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# 200 కోట్ల మార్క్ వసూళ్లు.. దేవుని దేశం ఎదుగుతోంది!

ప్రపంచవ్యాప్త బాక్సాఫీస్ గణాంకాల ప్రకారం 200 కోట్లు వసూలు చేసిన మొదటి మలయాళ సినిమా గా 2018 రికార్డులకెక్కింది. జూడ్ ఆంథనీ జోసెఫ్ సర్వైవల్ డ్రామా 2018 మలయాళ చిత్ర పరిశ్రమలో ఆశ్చర్యపరిచే రికార్డు ను సాధించింది. ఈ సంచలన క్షణం మలయాళ సూపర్ స్టార్‌గా ఎదురే లేని స్థాయి లో ఉన్న మోహన్ లాల్ 'పులిమురుగన్' కలెక్షన్ లను ఈ చిత్రం అధిగమించింది. గతం లో అత్యధిక వసూళ్లు చేసిన మలయాళ చిత్రంగా పులిమురుగన్ ఇన్నాళ్లు రికార్డుల్లో నిలిచింది. ఇప్పుడు ఆ రికార్డ్ బ్రేక్ అయింది.

2018 కంటే ముందు మలయాళంలో 100 కోట్ల క్లబ్ మాత్రమే సాధ్యమైంది. కనీసం




150కోట్ల క్లబ్ కానీ.. 200 కోట్ల క్లబ్ కానీ ఏ ఇతర హీరో కి సాధ్యపడలేదు. గాడ్స్ వోన్ కంట్రీ కేరళ సెంటిమెంట్ ప్రజల అమితాదరణ కు కారణమైంది. 2018లో వరద కల్లోలాన్ని ఎదుర్కొన్న నగరాల దారుణ సన్నివేశాన్ని కళ్ల కు కట్టినట్టు తెరకెక్కించిన జూడ్ అంథోని కి ఇది ఊహించని ఫలితం. అతడి కి మంచి పేరొచ్చింది. సినిమా ఆద్యంతం కట్టతెంచుకున్న డ్యామ్ వరద ను హృద్యంగా చూపించడం లో అతడు సక్సెసయ్యాడు. మొదట ఈ చిత్రం 150 కోట్ల క్లబ్ లోకి ప్రవేశించిన మొదటి మలయాళ చిత్రంగా చరిత్ర సృష్టించింది. దేశీయ వసూళ్లలో రూ.100 కోట్లు దాటిన తొలి మాలీవుడ్ చిత్రంగా కూడా నిలిచింది.

2018 కేరళ బాక్సాఫీస్ వద్ద రికార్డుల ను బద్దలు కొడుతూనే ఉంది. ఈ సినిమా 135 కోట్ల షేర్ మార్క్ ను దాటింది. తమిళం- తెలుగు- హిందీ డబ్బింగ్ వెర్షన్లు ఇటీవల విడుదలయ్యాయి దాని విజయాన్ని జోడించాయి. అంతే కాకుండా 2018 జూన్ 7 నుండి సోనీ లైవ్ లో ఈ సినిమా ప్రసారం చేయడానికి అందుబాటు లో ఉంది. వీక్షకుల కు ఓటీటీ రిలీజ్ పైనా పూర్తి ఆసక్తిని కలిగి ఉన్నారు. తాజా ప్రకటన లో ప్రపంచ వ్యాప్తంగా బిజినెస్ లో 200 కోట్ల మార్క్ ను అధిగమించిన తొలి మలయాళ చిత్రంగా తన చిత్రం నిలిచిందని నిర్మాత వేణు కున్నప్పిల్లి సోషల్ మీడియా ద్వారా గర్వంగా ప్రకటించారు.

# ఆదిపురుష్ విడుదలపై సర్వత్రా ఆసక్తి

## నేటి నుంచి అడ్వాన్స్ బుకింగ్ షురూ

రోజు రోజుకు ఆదిపురుష్ సినిమాపై అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. మరో ఐదు రోజుల్లో విడుదల కాబోతున్న ఈ సినిమా కోసం ప్రేక్షకులే కాదు సినీ సెలబ్రెటీలు సైతం అమితాసక్తితో ఎదురు చూస్తున్నారు. నిన్న మొన్నటి వరకు పెద్దగా అంచనాల్లేని ఈ సినిమాపై ట్రైలర్ సహా రెండు పాటలు ఓ రేంజ్ లో హైప్ క్రియేట్ చేశాయి. రామయణం ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహించాడు. గతేడాది చివర్లో విడుదలైన టీజర్ ఓ రేంజ్‌లో ట్రోల్స్‌కు గురైంది. దాంతో చిత్రయూనిట్ దెబ్బకు ఆరు నెలలు షూటింగ్‌ను వాయిదా వేసి మెరుగైన వీఎఫ్ఎక్స్‌ను తీర్చిదిద్దడంలో



మునిగిపోయింది. ఇక ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. టీజర్‌తో వచ్చిన నెగిటివిటీ అంతా ట్రైలర్‌తో పటా పంచలయింది. ఇటీవలే రిలీజైన్గ ÷నైల్ ట్రైలర్ కు కూడా విశేష స్పందన వచ్చింది. ఇప్పటికే సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 16న పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో చిత్రబృందం ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ కు సంబంధించిన బిగ్ అప్డేట్ ను ప్రకటించింది. ఈ సినిమా బుకింగ్స్ ఆదివారం నుంచి స్టార్ట్ కాబోతున్నట్లు వెల్లడించింది.

ఇక ఈ సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలోనే పెద్ద మొత్తంలో కలెక్షన్లు వస్తాయని చిత్రబృందం ధీమాగా ఉంది. మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహించాడు. ప్రభాస్ రాముడి పాత్ర పోషించగా.. కృతిసనన్ సీతగా కనిపించనుంది. లంకాధిపతి రావణాసురుడిగా బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కనిపించనున్నాడు. రెట్రో ఫైల్స్, టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాను తెలుగులో పీపుల్ మీడియా సంస్థ రిలీజ్ చేస్తుంది.

# వరుణ్-లావణ్యల లవ్ ఇంట్లోనే నిరాడంబరంగా ఎంగేజ్‌మెంట్

ముందే హింట్ ఇచ్చిన అల్లు అరవింద్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రేమలో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే! ఆమె ఎవరో కాదు లావణ్య త్రిపాఠీ అని కూడా అభిమానులకు తెలుసు. వీరిద్దరూ కలిసి 'మిస్టర్' చిత్రంలో నటించారు. 2016 ఏప్రిల్‌లో ప్రారంభమైన ఈ చిత్రం 2017 ఏప్రిల్‌లో విడుదలైంది. ఆ సమయంలోనే వరుణ్-లావణ్యల మధ్య ప్రేమ చిగురించిందని తెలుస్తోంది. అప్పటి నుంచి ప్రేమలో ఉన్నట్లు, ఎంగేజ్‌మెంట్ తర్వాత లావణ్య చేసిన పోస్ట్‌తో నిజమని తెలుస్తోంది. ని÷శ్చితార్థం ఫొటో పోస్ట్ చేసి '2016 - ఫౌండ్ మై ఫర్ ఎవర్' అని వరుణ్‌తేజ్‌కు ట్యాగ్ చేసింది. దీంతో వీరిద్దరి మధ్య 2016లోనే ప్రేమ మొదలైందని అర్థమవుతోంది. తర్వాత అంతరిక్షం అనే చిత్రంలో కనిపించారు. అయితే వీరిద్దరి నుంచి చిన్న హింట్ కూడా రాలేదు. ప్రేమలో ఉన్నారనే గాసిప్ తప్ప ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన సందర్భాలు లేవు. అయితే ఈ మ్యాటర్‌ను ఇన్‌డైరెక్ట్‌గా అగ్ర నిర్మాత అల్లు అరవింద్ ముందే చిన్న హింట్ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. 'చావు కబురు చల్లగా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లావణ్య వేదికపైకి వచ్చిన అందరికీ హాయ్ చెప్తుండగా అల్లు అరవింద్ ఆమె చేతిలో నుంచి మైక్ తీసుకుని 'ఎక్కడో ఉత్తరాది నుంచి వచ్చి తెలుగు బాగా నేర్చుకుని మాట్లాడేస్తోంది. ఈ అమ్మాయి ఇక్కడే ఓ కుర్రాడి చూసుకుని పెళ్లి చేసుకుని సెటిలైపోతే బాగుంటుంది కదా' అని కామెంట్ చేశాడు. ఆయన మాటలకు లావణ్య సిగ్గుపడుతూ నవ్వేసింది. ఇప్పుడు ఈ వీడియో చూసిన జనాలు. 'మీరు ముందే చెప్పారు సర్, కానీ మేమే క్యాచ్ చేయలేకపోయాం..అని కామెంట్లు చేస్తున్నారు. లావణ్య ఇన్‌స్టాగ్రామ్‌లో ఇచ్చిన సంవత్సరం ప్రకారం వరుణ్-లావణ్యల ప్రేమకు ఎనిమిదేళ్లు అని తెలుస్తోంది. గత నాలుగు నెలలుగా వీరిద్దరూ వివాహం చేసుకోబోతున్నారనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దీననిపై నాగబాబు కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'వరుణ్ చేసుకోబోయే అమ్మాయి ఎవరనేది తానే చెబుతాడు. పెళ్లి తర్వాత తను వేరేగా ఉంటాడు' అని తెలిపారు. శుక్రవారం



వరుణ్-లావణ్యల నిశ్చితార్థం నాగబాబు ఇంట్లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో వైభవంగా జరిగింది, పెళ్లి ఎప్పుడనేది తెలియాల్సి ఉంది.

# ఏటా మోక్షజ్ఞ ఎంట్రీపై ప్రకటనలు

## తాజాగా వచ్చే యేడు అంటూ పోస్ట్

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ హీరోగా ఎంట్రీ గురించి చాలాకాలంగా చర్చ నడుస్తోంది. బాలకృష్ణ ప్రతి పుట్టినరోజున మోక్షజ్ఞ ఎంట్రీకు సంబంధించి ప్రకటన వస్తుందని అభిమానులు ఎదురుచూస్తున్నారు.




అయితే బాలయ్య మాత్రం 'అతను చదువుకుంటున్నాడు... అతని సినిమా ఎంట్రీ అనేది దైవేచ్ఛ' అంటూ సమాధానమిచ్చేవారు. అయితే ఈ ఏడాది మోక్షజ్ఞ ఎంట్రీ ఖాయమని బాలయ్య కూడా ఇటీవల ఓ వేదికపై చెప్పారు. నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు ఈ ఏడాది మోక్షజ్ఞ నుంచి సినిమా తప్పకుండా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మోక్షజ్ఞ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి ఓ ఆసక్తికర సందేశం వచ్చింది. అలాగే అతని లేటెస్ట్ ఫొటో కూడా షేర్ చేశారు. ఇందులో మోక్షజ్ఞ చాలా స్లిమ్ లుక్‌లో అలరించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట హల్‌చల్ చేస్తోంది. అలాగే 'గర్జించడానికి రెడీ.. డేట్ గుర్తు పెట్టుకోండి అంటూ 6-9-2024 డేట్‌ను వేశారు. అంటే నందమూరి మోక్షజ్ఞ హీరోగా సినిమా ఖాయమైందని, వచ్చే ఏడాది సెప్టెంబర్ 6న సినిమా విడుదల అని ఆ పోస్టులు పేర్కొన్నారు. అయితే దీన్ని బట్టి మోక్షజ్ఞ త్వరలోనే సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన బాలకృష్ణ, ఆయన టీమ్ నుంచి రాలేదు. ఆ ట్వీట్ నిజమైతే వచ్చే ఏడాది నందమూరి మోక్షజ్ఞను తెరపై చూడొచ్చని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయిఏత ఈ చిత్రానికి దర్శకుడు ఎవరనేది తెలియదు.

# సహారా వ్యవస్థాపకుడిపై సినిమా...సహారాశ్రీ

సహారా ఇండియా వ్యవస్థాపకుడు, వ్యాపారవేత్త సుబ్రతో రాయ్ జీవిత కథ ఆధారంగా సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఆ ఫిల్మ్‌కు సహారశ్రీ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. వివాదాస్పద ద కేరళ స్టోరీ చిత్రాన్ని తీసిన సుదీప్తో సేన్ ఈ ఫిల్మ్‌ను డైరెక్ట్ చేస్తున్నారు. జూన్ పదో తేదీన సుబ్రతో రాయ్‌కు 75 ఏళ్ల నిండుతున్నాయి. ఈ నేపథ్యంలో సందీప్ సింగ్, డాక్టర్ జయంతిలాల్ ప్రొడ్యూసర్లుగా ఈ ఫిల్మ్ తీయనున్నారు. భారత దేశంలో ఎలా సుబ్రతో రాయ్ ఓ డైనమిక్ వ్యాపారిగా మారాడో ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ ఫిల్మ్‌కు కతను రిషి వీరమణి అందిస్తున్నారు. మ్యూజిక్ ఏఆర్ రెహ్మాన్. గుల్జార్ సాహిత్యాన్ని అందిస్తున్నారు. వచ్చే ఏడాది ఆరంభంలో షూటింగ్ ప్రారంభంకానున్నది. మహారాష్ట్ర, యూపీ, ఢిల్లీ, బీహార్, కోల్‌కతా, లండన్ నగరాల్లో ఈ సినిమాను షూట్ చేయనున్నారు.






# నందమూరి బాలకృష్ణ 109 చిత్రం

## వయలెన్స్ కా విజిటింగ్ కార్డ్' ట్యాగ్

నందమూరి బాలకృష్ణ 109 చిత్రానికి సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ శ్రీకారం చుట్టింది. ఒటీవల 'వాల్తేరు వీరయ్య' చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న కె.ఎస్ రవీంధ్ర ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'వయలెన్స్ కా విజిటింగ్ కార్డ్' ట్యాగ్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యున్ ఫర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శనివారం బాలకృష్ణ పుట్టిన రోజు




సందర్భంగా ఈ చిత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీనికి సంబంధించి ఆసక్తికర పోస్టర్ విడుదల చేశారు. ఓ సూట్‌కేస్‌లో కత్తి, గొడ్డలి, సుత్తి వంటి ఆయుదాలతోపాటు మందు బాటిల్, సిగిరెట్ పెట్టె ఉన్నాయి. 'ప్రపంచానికి అతను తెలుసు.. కానీ ఎవరికీ అతని ప్రపంచం తెలీదు' అనే ట్యాగ్‌లైన్ జోడించారు. పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ చిత్రం త్వరలో సెట్స్ మీదకెళ్లనుంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. ఇతర వివరాలు త్వరలో వెల్లడిస్తారు.

# ప్రభాస్ ప్రాజెక్ట్ ఐ

## మ్యూజిక్ వర్క్ స్టార్ట్ అయినట్లు వెల్లడి

ప్రభాస్ హీరోగా పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కుతున్న సినిమా 'ప్రాజెక్ట్-ఐ'. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటుంది. ముందు నుండి మేకర్స్ ఈ సినిమాను ఇంటర్నేషనల్ లెవల్లో రూపొందిస్తున్నట్లు చెబుతూనే వస్తున్నారు. దానికి తగ్గట్లే ఈ సినిమా కోసం కొత్తగా కార్లు వంటివి తయారు చేస్తున్నారు. ఇక ఇటీవలే రీఇన్వెంటింగ్ ది వీల్ అంటూ ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఒక్క టైరు కోసం చిత్రయూనిట్ ఎంత కష్టపడిందో ఆ వీడియోలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఆ వీల్ సహాయంతోనే ప్రభాస్ టైమ్ ట్రావెల్ చేయబోతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు సినిమాకు సంబంధించిన ఏ చిన్న అప్డేట్ వచ్చిన అది ప్రేక్షకుల్లో మంచి అటెన్షన్ క్రియేట్ చేస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమా మ్యూజిక్ వర్క్బ స్టార్ అయినట్లు సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ వెల్లడించాడు. ప్రాజెక్ట్ కే కోసం నా మ్యూజికల్ జర్నీ ఆఫ్రీకాలో స్టార్ట్ అయింది దీనికోసం ప్రపంచమంతా తిరుగుతాను అంటూ ఇన్స్టాలో వెల్లడించాడు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బిగ్ బీ అమితాబ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తుంది. ఇప్పటి వరకు టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో బోలెడన్ని సినిమాలు వచ్చాయి. కానీ నాగ్ అశ్విన్ ఈ సినిమాను సరికొత్త రీతిలో ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వబోతున్నట్లు ఇన్ సైడ్ టాక్. పైగా ఈ సినిమాలో సింగీతం శ్రీనివాస్ రావు భాగం కావడంతో ప్రేక్షకుల్లో భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి.





PRINTED AND PUBLISHED BY VNARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com